

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | ఆదివారం 06-09-2026 | సంపుటి - 31 | సంచిక - 104 | రూ : 4 | పేజీలు: 8




## నిరుద్యోగులను
# నిండా ముంచిన ప్రభుత్వం

- దేశం వదిలించు కున్న పార్టీని మన నెత్తిన పెట్టుకున్నాం
- హామీలు అమలు చేయని సీఎం రాజీనామా చేయాలి
- భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్

కరీంనగర్ : ఎన్నికల ముందు 'యూత్ డిక్లరేషన్' పేరిట అలవికాని హామీలతో నిరుద్యోగులను, విద్యార్థులను కాంగ్రెస్ మోసం చేసిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. రాబోయే 825 రోజులు ఈ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్‌గా మారతాయని ధ్వజమెత్తారు. తెలంగాణ సాధించిన కేసీఆర్ రాజీనామా చేయాలా? 1,000 రోజులైనా హామీలు అమలు చేయలేని సీఎం తరువాయి 2లో

## రూ.70 వేల కోట్లతో
# ఏఐ డేటా సెంటర్

## హైదరాబాద్‌లో ఏర్పాటుకు ముందుకొచ్చిన టీసీఎస్-హైపర్‌వాల్ట్

- దావోస్ చర్చల అనంతరం రికార్డు వేగంతో పట్టాలెక్కిన డీల్
- ప్రాజెక్టుతో 7 వేల మందికి ఉపాధి అవకాశాలు
- సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల సమక్షంలో ఎంవోయూ కుదుర్చుకున్న సంస్థ ప్రతినిధులు
- దేశానికే చరిత్రాత్మక ప్రాజెక్టుగా అభివర్ణించిన ముఖ్యమంత్రి



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం గ్లోబల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) విప్లవంలో మరో భారీ మైలురాయిని అధిగమించింది. దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయడానికి టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్) అనుబంధ సంస్థ 'హైపర్‌వాల్ట్' ముందుకొచ్చింది. రూ.70 వేల కోట్ల పెట్టుబడితో ఫ్యూచర్‌సిటీలో ఏర్పాటు చేసే ఈ డేటాసెంటర్ క్యాంపస్‌తో తెలంగాణ ఐటీ రంగం సరికొత్త శిఖరాలకు చేరుకోనుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 7 వేల మందికి ఉద్యోగావకాశాలు వస్తాయని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు సచివాలయంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో టీసీఎస్ ప్రతినిధుల బృందం, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు అవగాహన తరువాయి 2లో

## అత్యంత స్ఫూర్తిదాయక నేత మోదీ



- మోదీతో భేటీ కావడం తనకు లభించిన గౌరవమని వ్యాఖ్య
- విశ్వవేదికపై భారత్ పాత్ర కీలకంగా మారిందన్న బెల్జియం ప్రధాని

ప్రపంచ రాజకీయాల్లో తీవ్ర అస్థిరత, భౌగోళిక ఉద్రిక్తతలు నెలకొన్న ప్రస్తుత తరుణంలో భారత ప్రధాని మోదీ అనుసరిస్తున్న దౌత్య విధానాలు, నాయకత్వ పటిమపై బెల్జియం ప్రధాని బార్ట్ డె వెవర్ ప్రశంసలు కురిపించారు. ప్రపంచంలోని అత్యంత స్ఫూర్తిదాయకమైన, తరువాయి 2లో

# ఢిల్లీని ముంచెత్తిన భారీ వర్షం..
## రెడ్ అలర్ట్ జారీ!



- ఢిల్లీ-ఎన్‌సీఆర్‌ను ముంచెత్తిన భారీ వర్షాలు
- వాతావరణ శాఖ నుంచి రెడ్ అలర్ట్ జారీ
- లోతట్టు ప్రాంతాలు జలమయం, విమాన సేవలకు అంతరాయం
- ప్రయాణికులు ముందుగానే విమాన వివరాలు చూసుకోవాలని సూచన
- రేపటి నుంచి వర్షాలు తగ్గుముఖం పట్టే అవకాశం

2లో



## కోల్ గ్యాసిఫికేషన్ స్కీమ్
### పుకార్లను కొట్టిపారేసిన కేంద్రం

- కోల్ గ్యాసిఫికేషన్ స్కీమ్‌కు స్పందన లేదన్న వార్తల్లో నిజం లేదన్న కేంద్రం
- ఆరోపణలను ఖండించిన కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ
- ఇప్పటికే టీఎఫ్‌ఎల్, ఎన్‌టీపీసీల నుంచి దరఖాస్తులు వచ్చాయని వెల్లడి
- 2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గు గ్యాసిఫికేషన్ లక్ష్యం

2లో



## పాక్‌కు గట్టి సంకేతం..
# సింధు నదిపై భారత్ కొత్త ప్లాన్!

- సింధు నదిపై భారత్ తొలి రాక్ చెక్ డ్యామ్
- లఢఖ్ లోని ఉప్షి వద్ద నిర్మాణం
- దాదాపు 10 అడుగులు పెరిగిన నీటి మట్టం
- డ్యామ్‌లో 4 కోట్ల లీటర్ల నీటి నిల్వ
- ఇగూ ఫే కాలువ ద్వారా పొలాలకు నీరు

2లో

## విద్యాశాఖలో మార్పులు
# ఉపాధ్యాయులకు సీఎం రేవంత్ భరోసా



- పెండింగ్ టీచర్ల పదోన్నతులు పూర్తి చేశామన్న రేవంత్
- బదిలీలపై జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామన్న సీఎం
- రెండేళ్లలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ

2లో

## ఇక ప్రపంచ పటం మారనుందా?
# ఐక్యరాజ్య సమితిలో కీలక తీర్మానం

- కొత్త ప్రపంచ పటానికి యూఎన్‌ఓ ఆమోదం
- 164 దేశాలు తీర్మానానికి అనుకూలం
- అమెరికా మాత్రమే వ్యతిరేకంగా ఓటు
- కొత్త పటంలో పెద్దగా కనిపించనున్న ఆఫ్రికా
- ఈక్వల్ ఎర్త్ ప్రొజెక్షన్‌కు ప్రోత్సాహం




ప్రపంచ పటాన్ని చూడగానే ఆఫ్రికా కంటే యూరప్, ఉత్తర అమెరికా పెద్దవిగా కనిపిస్తాయి. కానీ వాస్తవ పరిస్థితి అలా కాదు. భూమి ఆకారాన్ని చదునైన పటంగా మార్చినప్పుడు ఏర్పడిన వక్రీకరణే దీనికి కారణం. ఇప్పుడు ఈ తేడాను సరిచేసేందుకు ఐక్యరాజ్యసమితి కీలక నిర్ణయం తీసుకుంది. ఆఫ్రికా అసలు పరిమాణానికి దగ్గరగా కనిపించే కొత్త పటానికి జనరల్ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. టోగో నేతృత్వంలో వచ్చిన తీర్మానానికి 164 దేశాలు అనుకూలంగా ఓటేశాయి. ఒక్క అమెరికా మాత్రమే వ్యతిరేకించింది. మరో ఆరు దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. ఈ నిర్ణయాన్ని ఆఫ్రికన్ యూనియన్ స్వాగతించింది. ప్రపంచ భౌగోళిక చిత్రణ మరింత కచ్చితంగా, సమానంగా ఉండేందుకు ఇదొక చారిత్రక అడుగు అని పేర్కొంతరువాయి 2లో

# రూ.70 వేల కోట్లతో ఏఐ డేటా సెంటర్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం గ్లోబల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) విప్లవంలో మరో భారీ మైలురాయిని అధిగమించింది. దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయడానికి టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్) అనుబంధ సంస్థ 'హైపర్‌వాల్ట్' ముందుకొచ్చింది. రూ.70 వేల కోట్ల పెట్టుబడితో ఫ్యూచర్‌సిటీలో ఏర్పాటు చేసే ఈ డేటాసెంటర్ క్యాంపస్‌తో తెలంగాణ ఐటీ రంగం సరికొత్త శిఖరాలకు చేరుకోనుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 7 వేల మందికి ఉద్యోగావకాశాలు వస్తాయని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు సచివాలయంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో టీసీఎస్ ప్రతినిధుల బృందం, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు అవగాహన ఒప్పందం(ఎంవోయూ) కుదర్చుకున్నారు. టీసీఎస్ నుంచి ఆ సంస్థ సీఈవో కృతివాసన్, హైపర్‌వాల్ట్ డేటాసెంటర్ సీఈవో దీపేశ్‌నంద, ఉపాధ్యక్షుడు రాజన్న పాల్గొన్నారు. అమెరికా నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓపెన్ ఏఐ చీఫ్ టెక్నాలజీ అధికారి ఉదయ్ రుద్రరాజు హాజరయ్యారు. ఈ ఏడాది జనవరిలో దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టాటాసన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ మధ్య జరిగిన భేటీలో ఈ ప్రాజెక్టు ప్రతిపాదనకు పునాది పడింది. కేవలం 8 నెలల వ్యవధిలోనే మిగతా ఐదు పోటీ రాష్ట్రాలను వెనక్కి నెట్టి తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును దక్కించుకోవడం విశేషం. రాష్ట్ర ప్రభుత్వం టీసీఎస్ ప్రతినిధులతో పలుమార్లు చర్చలు జరపడంతో కొద్దినెలల్లోనే కార్యరూపం దాల్చిందని అధికారవర్గాలు పేర్కొన్నాయి.

* **ప్రభుత్వాలు మారినా పాలసీలో తేడాలు లేవు: సీఎం రేవంత్‌రెడ్డి**

ఎంవోయూ సందర్భంగా టీసీఎస్‌హైపర్‌వాల్ట్ ప్రతినిధులను ఉద్దేశించి సీఎం మాట్లాడుతూ... ''ఏఐ విప్లవంలో హైదరాబాద్ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలవనుంది. దేశానికే ఇది చరిత్రాత్మక ప్రాజెక్టుగా నిలుస్తుంది. ఫ్యూచర్‌సిటీ నా కల. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా 2034 నాటికి రాష్ట్రంలో ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆ కార్యాచరణలో ఏఐ డేటాసెంటర్ ప్రాజెక్టు కీలక ముందడుగు. 1994 తర్వాత రాష్ట్రంలో చంద్రబాబునాయుడు చాలా పెట్టుబడులను తీసుకొచ్చారు. తర్వాత వైఎస్ రాజశేఖరరెడ్డి దాన్ని కొనసాగించారు. తర్వాత పదేళ్లపాటు భారాస అధికారంలో ఉంది. ఇతర రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారితే పాలసీలు మారుతుంటాయి. తెలంగాణలో మాత్రం పార్టీల మధ్య రాజకీయాలు, సిద్ధాంతాల పరంగా తేడాలు ఉన్నా పాలసీలపై ఎలాంటి భిన్నాభిప్రాయాలు లేకుండా పెట్టుబడిదారులకు భరోసాగా ఉంటున్నాం. ఫ్యూచర్‌సిటీలో ఏర్పాటు చేసే రేడియల్ రోడ్డుకు భారతరత్న, దివంగత రతన్‌టాటా పేరు పెట్టాం. హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి టీసీఎస్ హైపర్‌వాల్ట్ ముందుకు రావడం అభినందనీయం. దీన్ని పూర్తిచేసి 2028 జూన్ 2వ తేదీన ప్రారంభించాలని ఆ సంస్థ ప్రతినిధులకు నేను విజ్ఞప్తి చేస్తున్నా'' అని సీఎం పేర్కొన్నారు.

* **ఏఐ దిగ్గజాలు హైదరాబాద్ వైపు: మంత్రి శ్రీధర్‌బాబు**

''ఈ ఏడాది దావోస్‌లో టాటా సన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్‌ను కలిసి తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఆ మేరకు రాష్ట్రంలో రూ.70 వేల కోట్ల పెట్టుబడికి ముందుకు రావడం మా ప్రభుత్వంపై, సీఎం ఆలోచనా విధానంపై ఉన్న విశ్వాసమే కారణం. ఫ్యూచర్‌సిటీకి ఎవరొస్తారని కొందరు మాట్లాడారు. వాటిని తోసిపుచ్చుతూ ఇప్పుడు ఇంత పెద్దమొత్తంలో పెట్టుబడులు వచ్చాయి. రాష్ట్రంలో చేపట్టనున్న తెలంగాణ రైజింగ్ గురించి వివరిస్తున్నాం కాబట్టే పెట్టుబడులు వస్తున్నాయి'' అని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. టీసీఎస్ సీఈవో కృతివాసన్ మాట్లాడుతూ... ఏఐ వద్ద ఉన్న సమాచారంతో క్లౌడ్, ఇంజినీరింగ్, సమాచార మార్పిడి వంటి వాటిని అనుసంధానిస్తామని, ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇంటెలిజెన్స్ వంటి అంశాలను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేగంగా స్పందించి ఈ సెంటర్‌కు కావాల్సిన ఏర్పాట్లను పూర్తి చేసిందని వెల్లడించారు. హైపర్‌వాల్ట్ ఇండియా సీఈవో దీపేశ్‌నంద మాట్లాడుతూ... ఏఐలో భవిష్యత్తు అంశాలను కూడా పరిగణనలోకి తీసుకొని మౌలిక వసతులను కల్పిస్తామని తెలిపారు. హైపర్‌వాల్ట్ ఉపాధ్యక్షుడు రాజన్న మాట్లాడుతూ... ప్రస్తుతం టీసీఎస్ ద్వారా 83 వేల మంది ఉద్యోగాలు చేస్తున్నారని, ఏఐ డేటాసెంటర్ ఏర్పాటుతో మరింత మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఐటీ, పరిశ్రమల శాఖ అధికారులు పాల్గొన్నారు.

**ప్రాజెక్టు ముఖ్యాంశాలు**

ఈ వినూత్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణ కోసం హైపర్‌వాల్ట్ దాని భాగస్వామ్య సంస్థలతో కలిసి రూ.70 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. హైదరాబాద్‌లో 250 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో 1 గిగావాట్ (1000 మెగావాట్లు) సామర్థ్యంతో గ్రీన్‌ఎనర్జీ, వాటర్‌న్యూట్రల్ (నీటి వృథా లేని) డిజైన్లతో దీన్ని నిర్మించనున్నారు. ఆధునిక లిక్విడ్ కూలింగ్ కంప్యూటింగ్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచంలోని అగ్రశ్రేణి ఏఐ కంపెనీలు, హైపర్‌స్కేలర్లు, గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్‌లకు అవసరమైన సేవలు అందించనుంది. దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ ఉత్తర్‌ప్రదేశ్‌లో ఉండగా... హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేది దాన్ని అధిగమించనుంది. ఒక రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రైవేటు భాగస్వామ్య సంస్థకు మధ్య జరిగిన ఒప్పందాలలో ఇదొక భారీ డీల్.

## ఢిల్లీని ముంచెత్తిన భారీ వర్షం..

### రెడ్ అలర్ట్ జారీ!

దేశ రాజధాని ఢిల్లీతో పాటు దాని పరిసర ప్రాంతాలను (ఎన్‌సీఆర్) శనివారం ఉదయం కూడా కుండపోత వర్షం ముంచెత్తింది. భారీ వర్షాల కారణంగా అనేక ప్రాంతాలు జలమయమవడంతో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఢిల్లీకి 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. వర్షాల వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలగడంతో పాటు, విమాన సర్వీసులపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. భారీ వర్షాల నేపథ్యంలో ఇండిగో, ఎయిర్ ఇండియా వంటి విమానయాన సంస్థలు ప్రయాణికులకు పలు సూచనలు జారీ చేశాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల విమాన సర్వీసులు ఆలస్యమయ్యే అవకాశం ఉందని, ప్రయాణికులు తమ విమాన ప్రయాణ స్థితిగతులను ముందుగానే తనిఖీ చేసుకోవాలని సూచించాయి. రోడ్లపై నీరు నిలిచిపోవడంతో విమానాశ్రయానికి చేరుకోవడానికి అదనపు సమయం పట్టవచ్చని హెచ్చరించాయి. అయితే, ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమాన రాకపోకలు ప్రస్తుతానికి సాధారణంగానే కొనసాగుతున్నాయని విమానాశ్రయ నిర్వహణ సంస్థ జీఎంఆర్ స్పష్టం చేసింది. నగర పరిధిలోని కన్నాట్ ప్లేస్ ఔటర్ సర్కిల్, గీతా కాలనీ, అక్బర్ రోడ్ వంటి ప్రధాన ప్రాంతాలు జలమయమయ్యాయి. కన్నాట్ ప్లేస్‌లో మోటార్ల సాయంతో నీటిని తోడివేస్తున్నప్పటికీ, కొన్ని దుకాణాల్లోకి వర్షపు నీరు చేరింది. గ్రేటర్ నోయిడా, నోయిడా ప్రాంతాల్లోనూ భారీ వర్షపాతం నమోదైంది. ఈ వర్షాల ప్రభావంతో ఢిల్లీ వాసులకు ఉక్కపోత నుంచి ఉపశమనం లభించింది. నగరంలో కనిష్ఠ ఉష్ణోగ్రత 24.8 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. అయితే, ఆదివారం నుంచి వర్షాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని, సెప్టెంబర్ 7 నుంచి కేవలం తేలికపాటి జల్లులు మాత్రమే కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

## అత్యంత స్ఫూర్తిదాయక నేత మోదీ

(మొదటిపేజీ తరువాయి)

తెలివైన నేతల్లో మోదీ అగ్రగామి అని అభివర్ణించిన ఆయన... మోదీతో భేటీ కావడం తనకు లభించిన గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచంలోని పలువురు అగ్రనేతల ప్రసంగాలు విన్నప్పుడు ఆందోళన, అభద్రతా భావం కలుగుతాయని... కానీ ప్రధాని మోదీ మాట్లాడితే ఆయన చెప్పిన దార్శనికతను అనుసరించాలనే నమ్మకం, స్ఫూర్తి కలుగుతాయని వ్యాఖ్యానించారు. విశ్వవేదికపై భారత్ పాత్ర అత్యంత కీలకంగా మారిందని కొనియాడిన బెల్జియం ప్రధాని... ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా, వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను బెల్జియం ఒక విశ్వసనీయ భాగస్వామిగా చూస్తోందని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య దౌత్య, ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలను సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఇదే సమయంలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలు, టారిఫ్‌లపై ఆయన పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఏ క్షణాన ఏ నిర్ణయం తీసుకుంటారో తెలియని అస్థిరత వల్ల ప్రపంచ వాణిజ్యమే ప్రమాదంలో పడుతుందని... స్వేచ్ఛా వాణిజ్యం, బలమైన ద్వైపాక్షిక భాగస్వామ్యాల ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

### కోల్ గ్యాసిఫికేషన్ స్కీమ్

## పుకార్లను కొట్టిపారేసిన కేంద్రం

దేశంలో కోల్ గ్యాసిఫికేషన్ పథకానికి ఆదరణ కరవైందంటూ వస్తున్న కథనాలను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. రూ. 37,500 కోట్ల ప్రోత్సాహకాలతో కూడిన ఈ పథకానికి ఒక్క దరఖాస్తు కూడా రాలేదన్న ప్రచారాన్ని కేంద్రం తోసిపుచ్చింది. ఈ ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, ఇటువంటి అసత్య ప్రచారాలు ప్రాజెక్ట్‌పై ఎలాంటి ప్రభావం చూపలేవని కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ శనివారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఇప్పటికే ఈ పథకం కింద తాల్చేర్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (టీఎఫ్ఎల్), ఎన్‌టీపీసీ నుంచి దరఖాస్తులు అందినట్లు వెల్లడించింది. ఈ పథకానికి సంబంధించిన తొలి విడత దరఖాస్తుల గడువు సెప్టెంబర్ 7తో ముగియనుందని ఈ సందర్భంగా గుర్తుచేసింది. ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా దాదాపు 25 ప్రాజెక్టులు ఏర్పాటవుతాయని, తద్వారా సుమారు రూ. 2.5 లక్షల కోట్ల నుంచి రూ. 3 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు వస్తాయని కేంద్రం అంచనా వేస్తోంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 50 వేల మందికి పైగా ఉపాధి లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఇంధన అవసరాల కోసం దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. దేశీయ బొగ్గు నిల్వలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, 2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గును గ్యాసిఫికేషన్ ప్రక్రియ ద్వారా వినియోగంలోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం ఈ ఏడాది మే నెలలో ఈ ప్రతిష్ఠాత్మక పథకానికి ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే.

## పాక్‌కు గట్టి సంకేతం.. సింధు నదిపై భారత్ కొత్త ప్లాన్!

లడఖ్‌లో నీటి కొరతతో ఇబ్బంది పడుతున్న రైతులకు భారత్ ఊరటనిచ్చింది. సింధు నదిపై దేశంలోనే తొలి రాక్ చెక్ డ్యామ్‌ను నిర్మించింది. లేహ్‌లోని ఉప్షి వద్ద నిర్మించిన ఈ డ్యామ్ వల్ల నదిలో నీటి మట్టం దాదాపు 10 అడుగులు పెరిగింది. దీంతో వసంతకాలంలో సాగుకు నీరు అందక ఇబ్బంది పడుతున్న గ్రామాల పొలాలకు నీటిని మళ్లించే అవకాశం ఏర్పడింది. ఈ డ్యామ్‌ను సిమెంట్ ఉపయోగించకుండా పూర్తిగా సహజమైన పెద్ద రాళ్లతో నిర్మించారు. ఇందులో దాదాపు 4 కోట్ల లీటర్ల నీటిని నిల్వ చేయవచ్చు. ఈ నీటిని ఇగూ ఫే సాగునీటి కాలువ ద్వారా పొలాలకు అందిస్తున్నారు. ఇప్పటివరకు లడఖ్‌లోని పలు ప్రాంతాల్లో సింధు నది లోతైన లోయల మధ్య తక్కువ స్థాయిలో ప్రవహించేది. దీంతో వసంతకాలంలో పంపుల ద్వారా నీటిని తీసుకోవడం రైతులకు సాధ్యమయ్యేది కాదు. ఫలితంగా సాగు విస్తీర్ణం తగ్గిపోయింది. రైతులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఉప్షి వద్ద నిర్మించిన చెక్ డ్యామ్ స్థానిక వ్యవసాయానికి ఉపయోగపడటంతో పాటు వ్యూహాత్మకంగానూ ప్రాధాన్యం సంతరించుకుంది. సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసిన పరిస్థితుల్లో సరిహద్దు ప్రాంతాల్లో నదీ జలాలను వినియోగించుకునేందుకు మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామనే సంకేతాన్ని ఈ ప్రాజెక్టు ఇస్తోంది. లడఖ్ పాలన యంత్రాంగం ఇలాంటి మరిన్ని చెక్ డ్యామ్‌ల నిర్మాణంపై దృష్టి పెట్టింది. ఇందుకోసం కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖకు 36 ప్రాజెక్టులతో ప్రతిపాదన పంపింది. ఇందులో లేహ్ ప్రాంతంలో 7 హిమాలయన్ రాక్ చెక్ డ్యామ్‌లు, కార్గిల్‌లో 29 చెక్ డ్యామ్‌లు ఉన్నాయి. వీటి అంచనా వ్యయం రూ.56 కోట్లకు పైగానే ఉంది.

## ఇక ప్రపంచ పటం మారనుందా? ఐక్యరాజ్య సమితిలో కీలక తీర్మానం

(మొదటిపేజీ తరువాయి)

కొత్తగా ప్రోత్సహిస్తున్న పటాన్ని 'ఈక్వల్ ఎర్త్ ప్రొజెక్షన్' అంటారు. ఇది 2018లో రూపొందించారు. ఇందులో దేశాలు, ఖండాలు వాటి వాస్తవ భూవైశాల్యానికి అనుగుణంగా కనిపిస్తాయి. దీంతో ఆఫ్రికా పరిమాణం పెద్దగా కనిపిస్తుంది. యూరప్, ఉత్తర అమెరికా పరిమాణం మాత్రం మెర్కేటర్ పటంతో పోలిస్తే తగ్గుతుంది. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా ఉపయోగిస్తున్న మెర్కేటర్ పటాన్ని 1569లో ఫ్లెమిష్ కార్టోగ్రాఫర్ గెరార్డస్ మెర్కేటర్ రూపొందించారు. సముద్ర ప్రయాణాల్లో దిశలు, కోణాలను కచ్చితంగా చూపించేందుకు ఇది ఉపయోగపడుతుంది. అయితే భూమి గుండ్రని ఆకారాన్ని చదునైన పటంగా మార్చడం వల్ల ధ్రువాలకు దగ్గరగా ఉన్న ప్రాంతాలు వాస్తవం కంటే పెద్దగా కనిపిస్తాయి. అందుకే గ్రీన్‌లాండ్ దాదాపు ఆఫ్రికా అంత పెద్దదిగా కనిపిస్తుంది. వాస్తవానికి ఆఫ్రికా గ్రీన్‌లాండ్ కంటే దాదాపు 14 రెట్లు పెద్దది. అయితే యూఎన్‌ఓ నిర్ణయం వల్ల మెర్కేటర్ పటం వెంటనే కనుమరుగుకాదు. ఈ తీర్మానం తప్పనిసరి కాదు. దేశాలు, పాఠశాలలు, ప్రచురణ సంస్థలు, టెక్ కంపెనీలు కొత్త పటాన్ని స్వచ్ఛందంగా స్వీకరించాల్సి ఉంటుంది. టోగో మాత్రం ఈ ఏడాది చివరికల్లా తమ పాఠశాలల భౌగోళిక పుస్తకాల్లో కొత్త పటాన్ని తీసుకురావాలని నిర్ణయించింది.

## విద్యాశాఖలో కీలక మార్పులు.. టీచర్ల సమస్యలపై సీఎం రేవంత్ హామీ

విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల పదోన్నతులను పూర్తి చేశామని చెప్పారు. టీచర్ల బదిలీల విషయంలోనూ ప్రభుత్వం ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తోందన్నారు. కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. తల్లిదండ్రులతో సమానంగా పిల్లల భవిష్యత్తుకు పునాది వేసేది ఉపాధ్యాయులేనని రేవంత్‌రెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెండేళ్ల సమయం ఇస్తే సమస్యలను పరిష్కరించి చూపిస్తానన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని సీఎం చెప్పారు. సాంకేతిక విద్యకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విద్యావిధానంలో ఎలాంటి మార్పులు చేయడం లేదని స్పష్టం చేశారు. విద్యాశాఖ కమిషన్ ద్వారా అనేక సమస్యలను పరిష్కరిస్తున్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పీఆర్సీ సమస్యను పరిష్కరించామని చెప్పారు. ఇటీవల ఇందిరాపార్క్ వద్ద ఉపాధ్యాయులు ధర్నా చేయడం తనకు చాలా బాధ కలిగించిందన్నారు. కార్యక్రమానికి ముందు కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను సీఎం పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫొటో దిగారు.

## నిరుద్యోగులను నిండా ముంచిన ప్రభుత్వం

కరీంనగర్: ఎన్నికల ముందు 'యూత్ డిక్లరేషన్' పేరిట అలవికాని హామీలతో నిరుద్యోగులను, విద్యార్థులను కాంగ్రెస్ మోసం చేసిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. రాబోయే 825 రోజులు ఈ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్‌గా మారతాయని ధ్వజమెత్తారు. తెలంగాణ సాధించిన కేసీఆర్ రాజీనామా చేయాలా? 1,000 రోజులైనా హామీలు అమలు చేయలేని సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలా... అని ప్రశ్నించారు. కరీంనగర్‌లోని అంబేడ్కర్ స్టేడియంలో శనివారం నిర్వహించిన 'యువ సమరభేరి' సభలో కేటీఆర్ ప్రసంగిస్తూ... ''యువత కేవలం ఉద్యోగాలు, నోటిఫికేషన్లకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతతో ఆలోచించాలి. స్మార్ట్‌ఫోన్, సామాజిక మాధ్యమాల వేదికగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను దిల్లీ వరకు వినిపించాలి. సీఎం కుర్చీలో కూర్చొని అడ్డమైన జీవోలు తీసుకొచ్చి పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారు. వచ్చే శాసనసభ సమావేశాల్లో పాలిటెక్నిక్ విద్యార్థుల హక్కులు కాపాడేలా ప్రభుత్వం బిల్లు తెచ్చేవరకు భారాస పోరాడుతుంది.

* **కాంగ్రెస్‌కు జాక్‌పాట్.. తెలంగాణకు గ్రహపాటు**

రాష్ట్రాన్ని కాంగ్రెస్‌పార్టీ మూడు తరాలుగా ముంచింది. దేశం మొత్తం వదిలించుకున్న ఆ పార్టీని మన నెత్తిన పెట్టుకున్నాం. తెలంగాణలో అధికారంలోకి రావడం కాంగ్రెస్‌కు జాక్‌పాట్.. మనకు గ్రహపాటు అయింది. కాంగ్రెస్ వచ్చాక ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగాలపై వారికే స్పష్టత లేదు. ఒక్కో మంత్రి ఒక్కో సంఖ్య చెబుతున్నారు. ఉద్యోగాల భర్తీకి బదులుగా.. రాష్ట్రంలో భూములు, బొగ్గు, ఇసుక లూటిఫికేషన్లు జరుగుతున్నాయి.

**కేసీఆర్ హయాంలోనే రికార్డుస్థాయి నియామకాలు**

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో 2,32,308 ఉద్యోగాలకు ప్రకటనలిచ్చి... 1,60,081 నియామకాలను విజయవంతంగా పూర్తిచేశాం. నేను చెప్పినవి తప్పని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకొంటా. కేసీఆర్ హయాంలో ఇచ్చిన నోటిఫికేషన్లకు నియామక పత్రాలిచ్చి తామే భర్తీ చేసినట్లు రేవంత్‌రెడ్డి చెప్పుకోవడం సిగ్గుచేటు. కేసీఆర్ హయాంలో రూ.20 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తే.. రేవంత్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో రూ.12 వేల కోట్ల బకాయిలు పెట్టి కళాశాలలు మూతపడేలా చేస్తోంది. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని కేంద్రంలోని మోదీ మోసం చేస్తే.. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి మోసం చేశారు. కరీంనగర్ ఎంపీ కేంద్ర మంత్రిగా ఉండి కూడా జిల్లాకు ఒక్క పాఠశాలను, పరిశ్రమను తీసుకురాలేదు. రాష్ట్రంలోని సెమీ కండక్టర్ పరిశ్రమలను గుజరాత్‌కు ఎత్తుకుపోతుంటే భాజపా ఎంపీలు నోరు మెదపడం లేదు'' అని విమర్శించారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, సతీశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

* **లారీ తగిలి కేటీఆర్ కారు డోర్ స్వల్పంగా ధ్వంసం**

తిమ్మాపూర్ (మానకొండూర్): యువ సమరభేరి సభకు హైదరాబాద్ నుంచి వస్తున్న కేటీఆర్‌కు కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్గునూర్ వద్ద భారాస శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. అనంతరం ఆయన కారులో కూర్చున్నారు. ఈ సమయంలో కారు డోర్ తీయడంతో పక్క నుంచి వెళ్తున్న లారీ తగిలింది.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

చిగురుమామిడి,ప్రజాస్ఫూర్తి: చిగురుమామిడి మండల పరిధిలోని ముల్కనూర్ గ్రామంలో వివిధ కారణాలతో ఇటీవల మరణించిన జిల్లెల్ల కొమురయ్య, పంది పెల్లి శ్రీనివాస్, లంబాడి పల్లి గ్రామంలోని కయ్యం లింగయ్య, నాగేల్లి కనకా రెడ్డి, అలాగే చిగురుమామిడి మండల కేంద్రంలో కోనేటి వెంకవ్వ, మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్ మృతుల కుటుంబాలను మాజీ శాసనసభ్యులు,సిపిఐ సీనియర్ నాయకులు చాడ వెంకటరెడ్డి పరామర్శించారు. మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబ సభ్యులతో వెంకటరెడ్డి మాట్లాడి మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్ మరణం ఈ ప్రాంతానికి తీరని లోటు. కానిస్టేబుల్ ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయ రంగంలో కాలు మోపి, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, రెండుసార్లు చిగురుమామిడి గ్రామ సర్పంచ్ గా, జడ్పిటిసి గా విధులు నిర్వహించి ప్రజల్లో మంచి ప్రజానాయకుడుగా గుర్తింపు తెచ్చుకొని అనారోగ్యం మృతి చెందడం బాధాకరమని,ఈ ప్రాంతంలో ఒక మంచి ప్రజానాయకుడిగా పేరు తెచ్చుకున్నాడని, తాను ఎంపీపీగా ఉన్నప్పుడు అలాగే ఇందుర్తి శాసనసభ్యులుగా ఉన్నప్పుడు సర్పంచ్ హోదాలో సన్నిహితంగా ఉండేవాడని, రాజకీయ విభేదాలను మరిచి గ్రామానికి కావలసిన అభివృద్ధి పనులను గ చేయించుకునే వాడని వెంకటరెడ్డి గుర్తు చేశాడు. ముల్కనూర్ కు చెందిన పంది పెల్లి శ్రీనివాస్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. మృతుడు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స కోసం ఉండగా రైతు బీమా గడువు ఆగస్టు 14న ముగిసిపోయిందని,ఈ నేపథ్యంలో మృతునికి ఐదు లక్షల రైతు బీమా




ఆగిపోయిందని, కుటుంబం ఆర్థిక నష్టాలతో ఉన్నారని, ముగ్గురు కుమార్తెలు ఉన్నారని మానవీయ కోణంలో ప్రభుత్వం,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుటుంబాన్ని ఆదుకోవలసిన అవసరం ఉందని లేదా ఆర్థిక సహాయాన్ని తక్షణమే ప్రభుత్వం అందించి ఆదుకోవాలని వెంకటరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మాజీ జెడ్పిటిసి,సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి, మండల కార్యదర్శినాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు గూడెం లక్ష్మి, జిల్లా కౌన్సిల్ సభ్యులు తేరాల సత్యనారాయణ, సింగిల్ విండో డైరెక్టర్ ముద్రకోల రాజయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కాంతాల శ్రీనివాసరెడ్డి, ముల్కనూర్ ఉప సర్పంచ్ పైడిపల్లి వెంకటేష్,వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు ఎం.డి.ఉస్మాన్ పాషా,అనుమోజు జనార్ధన్ ,కయ్యం తిరుపతి,చిగురు మామిడి గ్రామ పంచాయతీ పంచాయతీ వార్డు సభ్యులు రాకం అంజవ్వ చెరుకు చిన్నసమ్మయ్య నాయకులు అందె పుల్లయ్య,గూళ్ళ రాజు తదితరులు ఉన్నారు.

## ప్రేమ పేరుతో మోసం

* **డిప్యూటీ తహసీల్దార్ ఆత్మహత్య కేసులో నిందితుడి అరెస్ట్**



మహబూబాబాద్,ప్రజాస్ఫూర్తి :మహబూబాబాద్ లో సంచలనం రేపిన డిప్యూటీ తహసీల్దార్ ఆత్మహత్య కేసులో పరారీలో ఉన్న ప్రధాన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ వార్డు ఆఫీసర్ గా పనిచేస్తున్న తేజావత్ శ్యామ్ (28), రేకులతండా,సీరోల్ మండలం వాసిని శుక్రవారం ఉదయం అదుపులోకి తీసుకున్నట్లు టౌన్ ఇంచార్జ్ సీఐ ఎన్ అంజలి తెలిపారు. మృతురాలిని ప్రేమిస్తున్నానని నమ్మించి మోసం చేసి,మరో మహిళను పెళ్లి చేసుకోవడంతో మనస్తాపానికి గురైన ఆమె గత నెల 17న ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది.అప్పటి నుండి నిందితుడు పరారీలో ఉన్నాడు.జిల్లా ఎస్పీ శభరీష్ పి.ఐపీఎస్ ఆదేశాలతో డీఎస్పీ తిరుపతిరావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి,సాంకేతిక ఆధారాలతో నిందితుడిని పట్టుకున్నారు.ఈ కేసును ఛేదించిన టౌన్ ఇన్చార్జి సీఐ అంజలి, సీసీఎస్ సీఐ హతిరామ్,ఎస్ఐలు సతీష్,తాహెర్ బాబా,ఉమ, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి: కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం,రేకొండ గ్రామములో శ్రీకృష్ణ మల్లికార్జున యాదవ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ కృష్ణ అష్టమి వేడుకలు నిర్వహించారు. శ్రీకృష్ణునికి కొబ్బరికాయలు కొట్టి,ఉట్టి కొట్టడం ప్రారంభించిన యువత,వారు మాట్లాడుతూ యాదవ సంఘం,యూత్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సంఘ భవనం ఆవరణలో ఉట్టిగొట్టడం కార్యక్రమం నిర్వహిస్తామని, వారు అన్నారు. ఉట్టి కొట్టడం చూడడానికి మహిళలు, యువకులు, గ్రామస్తులు, తండోపతండాలుగా వచ్చి తిలకించారు. యువకుల నృత్యాలు పలువురుని అలరింప చేశాయి, ఉట్టి కొట్టి విజయం సాధించిన యువతకు సంఘ యూత్ ఆధ్వర్యంలో 5016లు , ఐదు వెయిల పదహారు,రూపాయల నగదు బహుమతిగా అందజేసినారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ మల్లికార్జున యూత్ యాదవ సంఘ అధ్యక్షుడు సీత అనిల్, ఉపా అధ్యక్షులు పంజా తిరుపతి , ప్రధాన కార్యదర్శి ఆధారీ అఖిల్ కుమార్ క్యాషియర్ గద్ద కుమార్, సంయుక్త కార్యదర్శి పంకేర్ల అరుణ్,కార్యవర్గ సభ్యులు చందవేణి రాజు, సంగెం సాయి , అజయ్,యూత్ సభ్యులు కడెం రమేష్, కాసాని సతీష్ రాధారపు అజయ్, రాజు , బేరీ హరీష్, చేపూరి కుమార్,నవీన్, అజయ్ కుమార్, కేశవ్, శ్రీను, వంశీ , యాదవ కుల బంధువులూ , యువకులు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు ఆటపాటల్లో కూడా రాణించాలి

* **ముస్తాబాద్ అంబేద్కర్ నగర్ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ టీ-షర్ట్ల పంపిణీ**




ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: విద్యార్థులు చదువులో చక్కగా రాణించడంతో పాటు ఆటలకు కూడా తగిన సమయం కేటాయించి ప్రతిభ చూపాలని గూడెం గ్రామ వాస్తవ్యులు చిట్నేని వెంకటేశ్వర్ రావు ఆకాంక్షించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముస్తాబాద్‌లోని అంబేద్కర్ నగర్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ టీషర్టను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల విద్యార్థులందరికీ టీ షర్టు పంపిణీ చేసిన అనంతరం పలువురు మాట్లాడుతూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అంబటి రవీందర్, కాంప్లెక్స్ హెచ్ ఎం రాజిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ గౌడ్, అంజయ్య, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు శీలం పద్మ, గోండయ్య, శ్రీనివాస్ గౌడ్, రజిని, సంతోషి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు అందుకున్న కిష్టాపూర్ ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న



ప్రజాస్ఫూర్తి ,జన్నారం:మంచిర్యాల,జన్నారం మండలం కిష్టాపూర్ జెడ్పీఎస్ఎస్ ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కొడంగల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శనివారం రోజున ఆయన విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేశారు.గుండ రాజన్న 2023 నుండి కిష్టాపూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ,వరుసగా మూడు సంవత్సరాలు పదవ తరగతి ఫలితాలలో జిల్లా టాపర్లుగా పాఠశాలను నిలపడంలో కృషి చేశారు. అలాగే విద్యార్థల సంఖ్యను పెంచడంలో కీలకంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఘనత తనతో పని చేసే తోటి ఉపాధ్యాయుల సమిష్టి కృషి, సహకారం వలనే సాధ్యమైందని ఆయన అన్నారు. మంచిర్యాల జిల్లాకే అయన గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా రాజన్నకు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు,విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## నిరుపేద నవ వధువు పెళ్లికి చేయుత




ప్రజాస్ఫూర్తి ,జన్నారం:జన్నారం మండలం లోని చింతగూడ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన బిస్కుల రాములు - సరోజ గార్ల కూతురు మానస పెళ్లికి లయన్స్ క్లబ్ ఆఫ్ జన్నారం తరపున 10,000/- రూపాయలను శనివారం రోజున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బండారు మారుతిరాజు, ప్రధాన కార్యదర్శి గోలి రాము, కోశాధికారి రాంసింగ్,ఆర్ సి జక్కు భూమేష్, ఆర్ సి సెక్రటరీ కస్తూరి సతీష్,మల్లికార్జున్ , సభ్యులు నరెందులో గోపి,గోలి మణి ,విజయ్ కుమార్ ,వెలగందుల సురేష్, అనుముల రాజన్న ,వావిలాల రాజు కస్తూరి సతీష్,మల్లేష్‌ల్యాబ్ ,కొమురవెల్లి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

### సీఎం సభకు బయలుదేరిన

## వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



వలిగొండ, ప్రజాస్ఫూర్తి : నకిరేకల్ లో జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు నకిరేకల్ లో నిర్వహించిన ప్రజా వికాస్ సభకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో తరలి వెళ్లారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డిమాట్లాడుతూ నకిరేకల్ లో జరిగిన రేవంత్ రెడ్డి సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి బ్రహ్మరథం పట్టారని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిరస్థాయిగా నిలిచాడని అన్నారు. గత పాలకులు ప్రజాసంక్షేమా న్ని పూర్తిగా విస్మరించారని కానీ రేవంత్ రెడ్డి సర్ కార్ అధికారంలోకి వచ్చాక నిరంతరం ప్రజల కోసం పనిచేస్తూ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం జరుగుతుందని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలనుప్రజలు ఆదరిస్తున్నా రని వచ్చే ఐదు ఏళ్ళు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని వారు స్పష్టంగా చేశారు. సభకు తరలి వెళ్లిన వారిలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు చెరుకు శివయ్య గౌడ్ మస్కు నరసింహ ఎలిమినేటి సత్యనారాయణ కాసుల వెంకన్న గౌడ్ రాజశేఖర్ రెడ్డి కొండూరు సాయి బత్తిని పాండు బత్తిని వరుణ్ తదితరులు ఉన్నారు

## డబుల్ బెడ్రూం ఇళ్ల డ్రాపై సీపీఎం ధర్నా.. కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత

* **గ్రామ, వార్డు సభల తర్వాతే లబ్ధిదారుల ఎంపిక చేయాలని డిమాండ్.. పలువురు నాయకుల అరెస్ట్**

జనగామ,ప్రజాస్ఫూర్తి : డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను గ్రామ,వార్డు సభలు నిర్వహించిన అనంతరం డ్రా పద్ధతిలో చేపట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. మంచుప్పుల, కళ్లెం, జనగామ పట్టణం లోని మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారుల కు ఇప్పటికే వాటిలో నివాసం ఉంటున్న వారికే కేటాయించి పట్టాలు ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మా ట్లాడుతూ.. గ్రామ సభలు, వార్డు సభల ద్వారా అర్హులను గుర్తించి, పారదర్శకం గా ఇళ్ల కేటాయింపు చేపట్టాలన్నారు.ఇప్పటికే డబుల్ బెడ్రూం ఇళ్లలో నివాసం ఉంటున్న పేదలను పరిగణనలోకి తీసుకోకుండా ఆన్‌లైన్ దరఖాస్తుల ఆధారంగా కొత్తగా డ్రా నిర్వహించడం వల్ల వారి కి అన్యాయం జరుగుతుందని ఆరోపిం చారు. పట్టణంలోని మూడో విడత ఇం దిరమ్మ లబ్ధిదారులు, పాలకుర్తి మండ లం మంచుప్పుల, లింగాలఘణపురం మండలం కళ్లెం గ్రామాల్లో డబుల్ బె డ్రూం ఇళ్లలో నివాసం ఉంటున్న పేదల కు ఇళ్లను కేటాయించాలని కోరారు. గ తంలో ఇచ్చిన హామీల మేరకు సమస్య ను పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు ధర్నా సందర్భంగా సీపీఎం నాయకు లు కలెక్టరేట్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నిం చగా పోలీసులు అడ్డుకోవడంతో ఇరు వర్గాల మధ్య తోపులాట చోటుచేసు కుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు పలువురు సీపీఎం నాయకు లు, కార్యకర్తలను అదుపులోకి తీసుకు న్నారు. పోలీసులు తీసుకెళ్లే క్రమంలో కనకా రెడ్డికి స్వల్ప గాయాలయ్యా య ని సీపీఎం నాయకులు తెలిపారు. అరె స్టు చేసిన వారిని లింగాలఘణపురం, రఘునాథపల్లి పోలీస్ స్టేషన్లకు తరలించినట్లు పేర్కొన్నారు. అనంతరం నాయకులు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ ఏఓ కు అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా, పట్టణ నా యకులు,కౌన్సిలర్లు,ఎస్ఎఫ్ఐ నాయ కులు, మండల కమిటీ సభ్యులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థిని, విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం




* **ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య**

భువనగిరి, ప్రజాస్ఫూర్తి: శనివారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఉపాధ్యాయుల దినోత్సవం ,దిగంవత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేసి అనేక కార్యక్రమాలు చేపడుతున్నదన్నారు. సమాజంలో పవిత్రమైన స్థానం ఉపాధ్యాయులదని ఆయన కొనియాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల ప్రతిభను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయులగా ఎంపిక చేయడం ఉపాధ్యాయులకు ఎంతో గౌరవ ప్రదంగా ఉంటుందన్నారు. గురువులను సన్మానించుకోవడం అంటే ఒక జన్మదిన ధన్యమే అని అన్నారు. తల్లిదండ్రుల తర్వాత మనం ఎక్కువ గౌరవించేది గురువులని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు జన్మనిస్తే వారిని తీర్చిదిద్దే బాధ్యత గురువులదేనని వారి సేవలను కొనియాడారు. గురువులు ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తులో వెలుగులు నింపారని తెలిపారు. ఉపాధ్యాయుల శ్రమ మట్టిలో మాణిక్యం లాంటిది అని, ఉపాధ్యాయులు పిల్లలను తన సొంత పిల్లలుగా చూసుకుంటున్నారని తెలిపారు. తాను రైతు కుటుంబంలో పుట్టి ఒక ఉన్నత స్థాయికి ఎదిగామంటే ఆ గౌరవ ప్రదం గురువులకే దక్కుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భారతదేశం తోనే కాకుండా ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా విద్యా రంగం పై పెద్దపీట వేసిందని అన్నారు.ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సన్న బియ్యంతో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని ఇవ్వడం జరుగుతుందని అన్నారు. పాఠశాలలో అన్ని మౌలిక వసతులను కల్పించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఉపాధ్యాయులు ఏ పని చేసిన ఒక చిత్త శుద్ధితో పని చేస్తారని ఉపాధ్యాయులను అభినందించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ... ముందుగా ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థులకు విద్యాబోధనతో పాటు మంచి నడవడిక, క్రమశిక్షణ, నైతిక విలువలు నేర్పిస్తూ వారిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే మార్గదర్శకులని, వారి బోధన, ప్రోత్సాహం విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతారన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ విద్యార్థుల్లో సృజనాత్మకత, నైపుణ్యాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచి, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, ఆహారం అందేలా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని అన్నారు.అనంతరం 80 మంది ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను పురస్కారాలు,మెమెంటో శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయచైర్మన్ అవేజ్ చిస్తి, జడ్పీ సీఈఓ శోభారాణి,జిల్లా విద్యాధికారి బిక్షపతి,మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

* **ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్, దండి లక్ష్మి.**



హుస్నాబాద్ ,ప్రజాస్ఫూర్తి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా 3, 13, 16వ వార్డుల్లో ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వార్డు ప్రజలకు మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో పట్టణ ప్రజలు భాగస్వాములు కావాలని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆమె కోరారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పర్యావరణ పరిరక్షణకు ప్రజలు భాగస్వాములు కావాలని, అదేవిధంగా పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొండ రజిత, బొల్లి శ్రీనివాస్ వైద్యం కిరణ్ ప్రసాద్, పిల్లి తిరుపతి, బొలిశెట్టి రాజు మున్సిపల్ అధికారులు, మెప్మా ఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణ'లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం




ప్రజాస్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: పాల్వంచ పట్టణం నెహ్రూనగర్‌లోని నారాయణ పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు కూడా ఉపాధ్యాయులకు సహకరించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, బహుమతులు అందజేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు ఆటలు, పాటలతో ఉత్సాహంగా సందడి చేశారు. నారాయణ విద్యాసంస్థల ఖమ్మం ఏజీఎం రాంకీ ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పూరేటి నరసింహారావు, ఈటెక్నో కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, ఈచాంప్స్ కోఆర్డినేటర్ వినోద లక్ష్మి, డీన్ రామకృష్ణ, వీపీలు శైలజ, పద్మ, ఏవో వీర, పీఈటీ వినయ్ తదితరులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జన్నారం మండల మీసేవ సంగం నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజాస్ఫూర్తి , జన్నారం :మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో శనివారం రోజున జన్నారం మండల మీసేవ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులు గుండ పవన్ కుమార్, అధ్యక్షులు ఎస్కే మౌలానా, ఉపాధ్యక్షులు గోలి భానుచందర్,ప్రధాన కార్యదర్శి గోనె శిరీష సత్యం,కోశాధికారి కైరం మనోజ్ ,సభ్యులు గడ్డం తిరుపతి, తొట్ల అజయ్ కుమార్, సయ్యద్ ఇమ్రాన్, బి కిరణ్ నాయక్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ సంగం అభివృద్ధి కొరకు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

# అభివృద్ధిని ఓర్వలేకనే కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లుతున్నారు

* **కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజ్జెల రాజు**

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ప్రజల్లో తమ ఉనికిని కాపాడుకునేందుకే బి ఆర్ ఎస్ నాయకులు నిరాధారమైన విమర్శలు చేస్తున్నారని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం సాధిస్తున్న అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేకపోతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజ్జెల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లా బాల్ రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ కనమెని చక్రధర్ రెడ్డి అన్నారు. శనివారం ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు గజ్జెల రాజు అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రధాన గ్యారంటీలను అమలు చేస్తోందని గుర్తుచేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల రేషన్ కార్డులను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని వెల్లడించారు. బిఆరఎస్ నేతలు బాకీ కార్డుల పేరుతో చేస్తున్న డ్రామాలను ప్రజలు నమ్మే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. వ్యవసాయ రంగం, మహిళలు, యువతతో పాటు సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని చూసి ఓర్వలేకే ఈ విమర్శలని తెలిపారు. నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టి, రాబోయే రోజుల్లోనూ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పూర్తి మద్దతుగా నిలుస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గజ్జెల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లా బాల్ రెడ్డి, పార్లమెంట్ కో



కన్వీనర్ కనమెని చక్రధర్ రెడ్డి, ఆత్మ కమిటీ జిల్లా అధ్యక్షులు కొండం రాజిరెడ్డి, యూత్ విభాగ మండల అధ్యక్షులు రంజాన్ నరేష్, నాయకులు ఆరుట్ల మహేష్, ఎన్ ఎస్ యుఐ మిరుదొడ్డి భాను, యామండ్ల మల్లేష్, ఉచ్చిడి బాల్ రెడ్డి, శీల ప్రశాంత్, గోవర్ధన్ నాయక్, సారుగు రాకేష్, మామిళ్ల ఆంజనేయులు, అగర్వాల్ శ్రీనివాసరెడ్డి, బండారి సాయి, కుంబాల ప్రశాంత్, తలారి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇండిగో పైలెట్ గా ఎంపికైన మనోజ్ నాయక్

* **పైలట్ మనోజ్ నాయక్ ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేసిన గిరిజన నాయకులు.**



హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి: చిన్నప్పటి నుండి పైలట్ గా మారాలని కోరికను నిజం చేసుకొని ఇండిగో పైలట్ కు ఎంపికైన మనోజ్ నాయక్ కు అభినందనలు వెలువెత్తుతున్నాయి.హుస్నాబాద్ మండలం బల్లు నాయక్ తండ గ్రామ పంచాయతీకి చెందిన లావుడ్య బిక్షపతి గాయత్రిల కుమారుడు లావుడ్య మనోజ్ నాయక్ చిన్నప్పటి నుండి పైలట్ కావాలనే బలమైన కోరిక ఉండేది.ఆ కోరికను నిజం చేసుకోవాలని పట్టుదలతో చదివి శిక్షణ పొంది ఇండిగో పైలెట్ గా ఎంపిక కావడం జరిగింది.మామూలు గిరిజన తండాకు చెందిన మనోజ్ నాయక్ తల్లిదండ్రులు వృత్తిరీత్యా ఉపాధ్యాయులు గిరిజన తండా నుంచి ఆకాశపు అంచుల దాకా ఎగిరి కలను నిజం చేసుకున్న పైలెట్ కు హుస్నాబాద్ నియోజకవర్గ గిరిజన నాయకులు అభినందనలు తెలిపారు. ఇంటర్మీడియట్ చదివిన తర్వాత ఎన్నో కష్టాలను అధిగమించి పైలట్ గా శిక్షణ పొంది తర్వాత హుస్నాబాద్ ప్రాంతం నుంచి ఒక గిరిజన బిడ్డ పైలెట్ గా మారడం పట్ల మాకు ఎంతో సంతోషంగా ఉందని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## రిటైర్డ్ ఉద్యోగస్తులను సన్మానించిన కాలనీవాసులు



వలిగొండ, ప్రజాస్ఫూర్తి :ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగావలిగొండ మండల కేంద్రంలోని వెంకటేశ్వర నగర్ కాలనీరిటైర్డ్ ఉద్యోగస్తులను శనివారం ఆ కాలనీ గౌరవ అధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి అధ్యక్షుడు భీమిడి యాదిరెడ్డి ఆధ్వర్యంలో కాలనీ కమిటీ సభ్యులుసన్మానించారు అనంతరం కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణమును పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులుపాల్గొన్నారు.

## నినాదాల మధ్య నిండు ప్రాణం.. అంబులెన్స్‌కు దారి చూపిన ఖాకీలు



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ర్యాలీలు కొనసాగు తున్న సమయంలో పేషెంట్‌తో ప్రభు త్వ ఆసుపత్రికి వెళ్తున్న అంబులెన్స్ ర్యాలీ చేస్తున్న జనాల మధ్యలో చిక్కు కుంది. విషయం గమనించిన ఎస్సై చెన్నకేశవులు, ట్రాఫిక్ సిబ్బంది దిలీప్ వెంటనే స్పందించారు. జనాలను పక్క కు జరిపి అంబులెన్స్‌కు ప్రత్యేకంగా దా రి కల్పించడంతో పేషెంట్‌ను సకాలంలో ప్రభుత్వాసుపత్రికి తరలించగలిగారు. అత్యవసర సమయంలో పోలీసులు చూపిన మానవత్వం,సమయస్ఫూర్తి, బాధ్యతాయుత స్పందన పై పలువురు అభినందనలు తెలిపారు. ర్యాలీలు, నిరసనల సమయంలో అత్యవసర వా హనాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతు న్నారు.

## రేవా ఆధ్వర్యంలో గురువుకు ఘన సత్కారం



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: రిటైర్డ్ హిందీ పండిట్ ఫాతిమా జోహార బేగం ను రేవా మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రేవా జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ, గౌరవ అధ్యక్షులు సోమ గోవర్ధన్, ఉపాధ్యక్షులు అంబటి రవీందర్, బీసీ సంఘం ఉపాధ్యక్షులు టి. మురళీధర స్వామి పాల్గొన్నారు.

## బిజెపి మహా దీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



ప్రజాస్ఫూర్తి, భైంసా:22ఏ నిషేధిత జాబితా నుంచి బాధితులను తొలగించాలని హైదరాబాదులోని ఇందిరా పార్కులో చేపట్టిన బిజెపి మహాదీక్షలో శనివారం ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బాధితులను తక్షణమే నిషేధిత జాబితా నుంచి తొలగించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ధరణితో గత ప్రభుత్వ హయంలో ఇబ్బందులు ఎదుర్కొంటే భూభారతితో ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని, భూ సమస్యల వల్ల రైతులు, భూములు కొన్నవారు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించిందన్నారు. ఇకనైనా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించి భూ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## ఘనంగా పోత లింగన్న స్వామి బొడ్రాయి పునర్నిర్మాణం



భువనగిరి, ప్రజాస్ఫూర్తి:భువనగిరి పట్టణంలోని 23వ వార్డు కాముని కంత ప్రాంతంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. స్థానికుల ఆరాధ్య దైవంగా కొలిచే పోత లింగన్న స్వామి బొడ్రాయి పునర్నిర్మాణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో చేపట్టారు. పునర్నిర్మాణంలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో 1 బర్రె పూజిత 23 వ వార్డు కౌన్సిలర్, బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు బొడ్రాయి వద్ద పూజలు నిర్వహించి, కాముని కంత ప్రాంత ప్రజలకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి సౌభాగ్యాలు కలగాలని ప్రార్థించారు. తరతరాలుగా ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఇలాంటి ఆధ్యాత్మిక ప్రదేశాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు.ప్రజల విశ్వాసమే వార్డు బలం..సంప్రదాయాల పరిరక్షణే తమ లక్ష్యం అని స్పష్టం చేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడేందుకు కూడా కృషి చేస్తామని తెలిపారు. బొడ్రాయి పునర్నిర్మాణ కార్యక్రమంతో కాముని కంత ప్రాంతంలో భక్తి వాతావరణం నెలకొనగా, స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో పోత లింగన్న కమిటీ సభ్యులు మాటూరు బిక్షపతి గౌడ్, నక్కల జగదీష్ యాదవ్,డొంకెనా శ్రీనివాస్ గౌడ్,పబ్బతి హరికిషన్ గౌడ్, బండారు రవివర్ధన్ ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఉడత దుర్గ ప్రసాద్ గౌడ్, ఎంగి సాయి,పోకల నాగరాజు,నామగోని అమర్ గౌడ్, కసర బోయిన సాయి యాదవ్, వార్డు మహిళలు, ప్రజలు పాల్గొని పోత లింగన్న ఆశీస్సులు పొందారు.

## దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కేసులు పరిష్కరించాలి

* **హుస్నాబాద్ ఏసిపి, ఎస్. సదానందం**



హుస్నాబాద్ ,ప్రజాస్ఫూర్తి:హుస్నాబాద్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను పారదర్శకంగా, చట్టబద్ధంగా త్వరితగతిన పరిష్కరించాలని హుస్నాబాద్ ఏసీపీ సాదారపు సదానందం అధికారులను ఆదేశించారు. స్థానిక ఏసీపీ కార్యాలయంలో డివిజన్ సీఐలు, ఎస్సైలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఏసీపీ సదానందం మాట్లాడుతూ తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసుల్లో ప్రాథమిక ఆధారాలను వెంటనే సేకరించి, గడువులోగా కోర్టుల్లో చార్జిషీట్లు దాఖలు చేయాలన్నారు. రాజీపడదగిన చిన్నపాటి సివిల్, క్రిమినల్ కేసులను గుర్తించి, జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఇరువర్గాల అంగీకారంతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులపై జరిగే నేరాల పట్ల విచారణను వేగవంతం చేసి బాధితులకు తక్షణ న్యాయం చేకూర్చాలన్నారు. సైబర్ నేరాలు, ఆర్థిక మోసాల కేసుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా ఉపయోగించి నిందితులను పట్టుకోవాలన్నారు. రాత్రి వేళల్లో గస్తీని మరింత పెంచాలని, కోర్టులు జారీ చేసిన ఎన్‌బీడబ్ల్యూలను పెండింగ్‌లో ఉంచకుండా నిందితులను వెంటనే కోర్టు ముందు హాజరుపరచాలని స్పష్టం చేశారు. బాధితులకు సత్వర న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రథమ కర్తవ్యమని, విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బాధితులు నిర్భయంగా స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసేలా ప్రజాహిత వాతావరణం కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ సి ఐ కె.శ్రీధర్ చేర్యాల సి ఐ రమేష్ ఎస్సైలు లక్ష్మారెడ్డి, అభిలాష్, ప్రశాంత్ అసిఫ్, మహేష్, అపూర్వ పాల్గొన్నారు.

### పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో
## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ప్రముఖ పాత్రను పోషిస్తారని, ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమశిక్షణ, ఉత్తమ సంస్కారాన్ని అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు గుండా రమేష్, తల్లాడ వెంకటేశ్వర్లు, బిక్కుమల్ల అరుణ్ కుమార్, సోమ మురళి, బండారు శేఖర్, పోతుగంటి రామయ్య, గుండా వెంకటేశ్వర్లు, దేవరశెట్టి జనార్ధన్, గోపారపు రాజు, రాపర్తి నవీన్, దేవరశెట్టి నాగరాజు, నకరికంటి లక్ష్మయ్య, చల్లా సోమయ్య , చారగండ్ల కృష్ణ, అన్నపూర్ణలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి ఉప్పల శ్రవణ్ కుమార్, పొలిటికల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాసు, సోమ వెంకటేశ్వర్లు, సోమ ప్రవీణ్ ,తల్లాడ సోమయ్య, బెలిదె అంజయ్య, నవిలిపురి నరేందర్, సోమ వెంకటేశ్వర్లు, సోమ ప్రవీణ్ ,తోట లక్ష్మీ నరసయ్య, సోమ సోమేశ్వరరావు, గుడిపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## లక్కీ డ్రా నిలిపివేయాలని కలెక్టరేట్ ఎదుట ఎర్రబెల్లి ధర్నా



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా కలెక్టరేట్ ఎదుట ఉద్రిక్త వాతావరణం నెలకొంది. డబుల్ బెడ్రూం ఇళ్ల లక్కీ డ్రాను నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ మాజీ మం త్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బీ ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు "కాంగ్రెస్ డౌన్ డౌన్" అంటూ నినాదాలు చే శారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ.. డబుల్ బెడ్రూం ఇళ్ల లక్కీ డ్రాను వెంటనే నిలిపివేయాల ని డిమాండ్ చేశారు.పేదలకు అందాల్సి న ఇళ్లను రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించకూడదని అన్నారు. "లక్కీ డ్రాను ఆపకపోతే కలెక్టరేట్‌ను ముట్టడిస్తాం. పేదలకు ఇళ్లు ఇవ్వాలి.. కాంగ్రెస్ పార్టీ వారికి కాదు" అని హెచ్చ రించారు. తమ ప్రభుత్వ హయాంలో పేదల కోసం సొంత నిధులతో స్థలాలు కొనుగోలు చేసి ఇళ్ల నిర్మాణం చేపట్టా మని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డబ్బులు తీసుకుని ఇళ్లను కేటాయిస్తోందని ఆరోపించిన ఎర్రబెల్లి, పేదలందరికీ న్యాయం జరిగేలా చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## షార్ట్ సర్క్యూట్‌తో రేకుల షెడ్డు దగ్ధం.. రూ.2 లక్షల ఆస్తి నష్టం

* **రూ.50 వేల నగదు, ఆధార్ కార్డులు, సర్టిఫికెట్లు బూడిద.. ప్రభుత్వ సాయం కోసం బాధితుల వేడుకోలు**



స్టేషన్‌ఘణపూర్/జనగామ, ప్రజా స్ఫూర్తి : జిల్లా లోని స్టేషన్‌ఘణపూర్ మండలం రాఘవాపూర్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఓ రేకుల షెడ్డు పూర్తిగా దగ్ధమైంది. గ్రామానికి చెందిన దినసరి కూలీలు బెజ్జం రాజు, రజిత కుటుంబాన్ని పోషించుకుంటూ జీవిస్తు న్నారు. శుక్రవారం ప్రమాదవశాత్తు వి ద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగడంతో ఇం ట్లో మంటలు చెలరేగి ఇల్లు పూర్తిగా కా లిపోయింది. ఈ ఘటనలో ఇంట్లో దాచి న రూ.50 వేల నగదు,పిల్లల సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులు, బ్యాంక్ పాస్‌బుక్‌లు మంటల్లో కాలిపోయాయి. నిత్యావసర వస్తువులు,దుస్తులు సైతం పూర్తిగా దగ్ధ మయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.2 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లింద ని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లు, సామగ్రి మొత్తం కోల్పోయి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రాజు, రజిత వేడుకుంటున్నారు.

## బాలికల పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: మహబూబాబాద్ జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ, డాక్టర్ శబరిస్, డీఎస్పీలు హాజరై విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.స్మార్ట్ ఫోన్లను అవసరమైనంత వరకే వాడాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లి పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలి

* **జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**




ప్రజా స్ఫూర్తి , భైంసా: బాసరలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం పర్యటించి వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొననున్న నేపథ్యంలో, పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు.మంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శనివారం బాసరలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయం, గోదావరి నది పరిసర ప్రాంతాల్లో చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి, సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్యక్రమాల షెడ్యూల్‌కు అనుగుణంగా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. పార్కింగ్, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ తదితర ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని, ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.అనంతరం భైంసా తహసీల్దార్ కార్యాలయంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పలువురు ఓటర్లతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి, ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి వారి సందేహాలను అడిగి తెలుసుకుని నివృత్తి చేశారు.ఈ కార్యక్రమాల్లో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇరిగేషన్, ఆర్అండ్‌బీ ఈఈలు అనిల్, సుభాష్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, బాసర ఆలయ ఈఓ అంజనా దేవి, తహసీల్దార్లు పవన్ చంద్ర, శశి భూషణ్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల ప్రజా పాలన పై ఘనంగా విజయోత్స బైక్ ర్యాలీ



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మహబూబాబాద్ మున్సిపాలిటీలో విజయోత్సవ బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ అధ్యక్షత వహించారు.బైక్ ర్యాలీ అనంతరం నిర్వహించిన సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమం, అభివృద్ధి,సామాజిక న్యాయానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు రైతు భరోసా,రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, యువతకు ఉద్యోగ అవకాశాలు వంటి అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి, సంక్షేమంతో తెలంగాణను ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్య నేర్పిన గురువులకు సన్మానం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: గురుపూజోత్సవం సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు గుండా రమేష్, వల్లెంల శేఖర్ లను జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది, రాచకొండ శ్రీనివాస్ లు సన్మానించారు. తమకు ప్రగతి స్కూల్ నందు పదవ తరగతి వరకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంత ఉపాధ్యాయులు గుండా రమేష్, ప్రభుత్వ పాఠశాల విశ్రాంత ఉపాధ్యాయులు వల్లెంల శేఖర్ లకు సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మొరిశెట్టి లక్షాధి , రాచకొండ శ్రీనివాసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే గురువు సంస్కారం నేర్పించి, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతారని అన్నారు. సమాజంలో గురువు యొక్క పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. తమకు విద్య నేర్పిన గురువు లను ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సన్మానించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చిలుముల సునీల్ రెడ్డి, చంచల నిఖిల్ ,పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు, కలకోట లక్ష్మయ్య, చల్లా లక్ష్మీకాంత్ , చల్లా లక్ష్మీప్రసాద్ , జూలకంటి నాగరాజు, బచ్చు పురుషోత్తం , నూనె యుగంధర్, సోమ ప్రవీణ్, గజ్జల రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## గరిడేపల్లి న్యూ జనరేషన్ స్కూల్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



గరిడేపల్లి ప్రజాస్ఫూర్తి: గరిడేపల్లి స్థానిక న్యూ జనరేషన్ స్కూల్ లో శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ రాష్ట్రపతి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పాఠశాల ప్రిన్సిపల్ ఆదిమల్ల గోపి, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు తమ ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అవుల నరసింహ రావు మాట్లాడుతూ "సమాజ నిర్మాణంలో మరియు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనది. క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల ముఖ్య లక్ష్యం" అని పేర్కొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు శ్రీలత, సుధారాణి, లక్ష్మి, అనూష, స్వాతి ,స్వప్న, మనీషా ,ఉపేంద్ర, హలీమా, జాస్మిన్ ,దీప్తి ,విద్యార్థినీ విద్యార్థులు, సిబ్బంది నరేందర్,అనిల్, రాణి, నవనీత పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో సింగరేణి పై చార్జ్ షీట్ విడుదల



చిగురుమామిడి/ ప్రజాస్ఫూర్తి:రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా పార్టీ అనుబంధ సంఘమైనటువంటి టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. దానిలో భాగంగా సింగరేణి సంస్థ లో ఎన్నికలు సమయం సమయంలో కార్మికులకు ఎన్నో ఆశలు చూపించి గెలిచిన గుర్తింపు సంఘం , ప్రాతినిధ్య సంఘాలు వారి స్వలాభం కోసం కార్మికుల నెత్తిన మన్ను కొట్టారని టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కుసాన వీరభద్రం తీవ్ర ఆవేదన చెందారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ బొగ్గు గనులు , కార్మికుల సొంతింటి ఇల్లు పథకం , వడ్డీ లేని రుణం, 250 గజాల స్థలం ఏమయ్యాయి అని ఆయన ప్రశ్నించారు. ఆదాయంపై ఇన్కమ్ టాక్స్ మాఫీ , సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ , ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయని ఆయన అంటూ , కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సింగరేణి కార్మికులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఆయన అంటూ , సింగరేణి బాగుపడాలంటే మళ్ళీ కెసిఆర్ రావాలని ఆయన అన్నారు. . కాంగ్రెస్ వెయ్యి రోజులు పాలన అధోగతి పాలైందని సింగరేణి కార్మికులకు ఎన్ని రోజులు పాలన మొండి చేయి చూపిందని ఇప్పటికైనా కార్మికులు ఆలోచించి సింగరేణిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ యూనియన్ నాయకులు , సభ్యులు పాల్గొన్నారు.

## కేజీబీవీల్లో ఇంగ్లీష్ టీచర్ల పోస్టులు.. దరఖాస్తులకు ఆహ్వానం

* **ఎంఏ ఇంగ్లీష్, బీఈడీతో పాటు బోధనానుభవం ఉన్న వారికి అవకాశం**

జనగామ,ప్రజాస్ఫూర్తి : జిల్లాలోని బచ్చ న్నపేట,నర్మెట్ట కస్తూర్బా గాంధీ బాలిక ల విద్యాలయాల్లో (కేజీబీవీ) ఇంటర్మీడి యట్ విద్యార్థులకు ఇంగ్లీష్ బోధించేం దుకు గంటల ప్రాతిపదికన ఉపాధ్యా యుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు తెలిపా రు. ఎంఏ ఇంగ్లీష్, బీఈడీతో పాటు బో ధనానుభవం ఉన్న అర్హులు సెప్టెంబర్ 7 నుంచి 10వ తేదీ వరకు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.23 వేల పారి తోషికం చెల్లించనున్నట్లు తెలిపారు.అర్హులైన అభ్యర్థులకు సెప్టెంబర్ 13న జి ల్లా ఐడీఓసీలో పరీక్ష నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు నిర్ణీత గడువు లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## వెయ్యి రోజుల్లో ములుగుకు మీరేం చేశారో చెప్పగలరా?

* **మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ సవాల్**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : తెలంగాణలో విద్యార్థులు మును పెన్నడూ లేని విధంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ సత్యవతి రాథోడ్ అన్నారు. ములుగులోని గట్టమ్మ తల్లిని దర్శించుకున్న అనంతరం, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విద్యార్థి యువజన సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ములుగును జిల్లాగా ఏర్పాటు చేసి, ట్రైబల్ యూనివర్సిటీ, మెడికల్ కాలేజీ, గురుకులాలు, కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం, ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ తీసుకొచ్చింది కేసీఆర్ ప్రభుత్వమేనని అన్నారు. ట్రైబల్ యూనివర్సిటీ కోసం 350 ఎకరాల భూమిని సేకరించి ఇచ్చిన ఘనత కేసీఆర్ దేనన్నారు.ములుగు ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర మంత్రిగా ఉన్న సీతక్క గారు ములుగు కోసం ఏం చేశారో చెప్పాలి. పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉండి అభివృద్ధి చేయాల్సింది పోయి సెటిల్మెంట్లకే పరిమితమయ్యారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనపై చర్చకు మేము సిద్ధం..మీరు సిద్ధమా?"అంటూ సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:మాజీ జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి, మాజీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మారావు, మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, నాయకులు భూక్యా జంపన్న, విజయ్, కె. మహేష్ తో పాటు స్థానిక కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, యువజన, విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూం ఇండ్లు లక్కీ డ్రా పద్ధతి లో కేటాయింపు

* **పారదర్శకంగా 2 బి.హెచ్. కె లబ్ధిదారుల ఎంపిక.**









జనగామ,ప్రజాస్ఫూర్తి : జనగామ మున్సిపాలిటీతో పాటు పాలకుర్తి, బచ్చన్నపేట మండలాల పరిధిలోని 512 డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు డ్రా నిర్వహించారు. జిల్లా సమీకృత కలె క్టరేట్‌లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధ్య క్షతన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షా లోమ్, మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి,డీసీపీ రాజ మహేంద్ర నాయ క్ సమక్షంలో డ్రా ప్రక్రియను పారదర్శకం గా చేపట్టారు. లబ్ధిదారుల అర్హత జాబితాను ఇందిరమ్మ ఇళ్ల ఎల్ 2 జాబితా, ప్రజావాణి దరఖాస్తుదారులు, ప్రజాప్రతినిధులు లిఖితపూర్వకంగా అందజేసిన పేర్లు అనే మూడు వనరుల ఆధారంగా రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. డ్రా ప్రక్రియ మొత్తాన్ని వీడియో చిత్రీకరిస్తూ, జిల్లా స్థాయి కమిటీ సమక్షంలో ఇన్ కెమెరా విధానంలో నిర్వహించినట్లు చెప్పారు. మొదటి దశలో అర్హుల కుటుంబాలను ఎంపిక చేసి, రెండో దశలో ఎంపికైన కుటుంబాలకు ఫ్లాట్లను కేటాయించనున్నట్లు కలెక్టర్ వివరించారు. డ్రా అనంతరం తాత్కాలిక కేటాయింపు ఉత్తర్వులు జారీ చేసి, మండల స్థాయి బృందాలతో క్షేత్రస్థాయిలో అర్హతలను పరిశీలిస్తామని తెలిపారు.అర్హత నిర్ధారణ అనంతరం తుది కేటాయింపు ఉత్తర్వులు జారీ చేసి గృహాల స్వాధీనం కల్పిస్తామని వెల్లడించారు.బాణాపురంలో 174, ఇటిక్యాలపల్లిలో 18, కొండాపురంలో 4, వావిలాలలో 31,గూడూరులో 70, బొమ్మెరలో 50, విస్నూర్ ఎస్సీ కాలనీలో 14, తొర్రూరులో 20, సిరిసన్న గూడెంలో 20, రాఘవాపురంలో 60, మంచుప్పులలో 30, వల్మిడిలో 21 డ బుల్ బెడ్రూం ఇళ్లకు లబ్ధిదారులను డ్రా ద్వారా ఎంపిక చేశారు. అదనంగా ఆయా ప్రాంతాల్లో వెయిటింగ్ లిస్ట్ లబ్ధిదారులను కూడా ఎంపిక చేశారు.ఎంపికైన లబ్ధిదారుల జాబితాలను గ్రామ పంచా యతీ, మున్సిపల్, తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రదర్శించడంతో పాటు జిల్లా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్‌రెడ్డి, ఆర్డీఓ గోపీరాం, కిరణ్ ప్రకాష్, ఆడిట్ అధికారి దేవేందర్, బచ్చన్నపేట, పాల కుర్తి, తహసీల్దార్లు హుస్సేన్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమైనది

* **ఠాగూర్స్ హైస్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు**





జగద్గిరిగుట్ట,ప్రజాస్ఫూర్తి: విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని ఛత్రపతి శివాజీ పీఠం తెలంగాణ ధార్మిక సెల్మెంబర్బైలూరు యోగేష్ ప్రభుఅన్నారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్లో గల ఠాగూర్స్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ఆయన హజరై భారతదేశ మాజీ రాష్ట్రపతి, గొప్ప తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి ఆయనతో పాటు పాఠశాల కరస్పాండెంట్బండారి సాయికుమార్,డైరెక్టర్ బండారినెహా, వెలుగు ఎడ్యూకేషనల్ట్రస్టువ్యవస్థాపకులు ఇక్కుర్తి నారాయణరావు లు హజరై పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. అనంతరం ఛత్రపతి శివాజీ పీఠం తెలంగాణ ధార్మిక సెల్మెంబర్బైలూరు యోగేష్ ప్రభు మాట్లాడుతూ కృషి. పట్టుదలతో అనుకున్న గమ్యాన్ని చేరుకుంటామన్నారు.విద్యార్థులకు పలు మంచి విషయాలను తెలియజేశారు. అంతకు ముందు మలబార్ గోల్డ్ అండ్ డైమాండ్స్ వారు 2025 26విద్యా సంవత్సరంలో10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు రావాడానికికృషి చేసిన ఉపాధ్యాయులకు బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులకు నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ బండారి సాయికుమార్ బహుమతులను అందజేసి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పలు విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శాంతి భూషన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య నాయకులు వారణాసి సురేష్ బాబు జన్మదిన వేడుకలు



ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం : చుంచుపల్లి మండల ఆర్యవైశ్య సంఘ మాజీ అధ్యక్షులు వారణాసి సురేష్ బాబు జన్మదిన వేడుకలను విద్యానగర్ కాలనీలో గల తమ్మిశెట్టి విజయ్ రైస్ షాపు దగ్గర ఆర్యవైశ్య మండల అధ్యక్షులు గరిణే వెంకటేశ్వరరావు అధ్యక్షతన సంఘ సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గరిణే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని , కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు . అనంతరం సంఘ సభ్యుల సమక్షంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి విజయ్ , కార్యదర్శి దాచేపల్లి పిచ్చయ్య , చకిలం సురేష్ , తమ్మిశెట్టి విజయ్ , వారణాసి వెంకటేశ్వర్లు , టీచర్ దాచేపల్లి హరికృష్ణ , ఉప కార్యదర్శి వందనపు వీరభద్రం ,నవీన్ , రాజు , వీరు , సంతోష్,సాయి , నాని , గౌరవాధ్యక్షులు అశోక్ , తదితరులు పాల్గొన్నారు .

## సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఘనంగా టీచర్స్ డే

* **రిటైర్డ్ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం :చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ లో గల సీనియర్ సిటిజన్స్ కార్యాలయం నందు ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను సభ్యుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు . ముందుగా విశ్రాంత ఉపాధ్యాయులు దేవరపు వెంకటేశ్వరరావు (,డివి) , చింతలపూడి వెంకన్న కు శాలువాలలతో సత్కరించి మెమొంటోలు అందజేశారు . ఈ సందర్భంగా సంఘ సెక్రటరీ సురేష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఉత్తమ సమాజ నిర్మాతలు, భారత దేశం అభివృద్ధి చెందటానికి పునాది వేసే వారని, అలాంటి వారికి సన్మానం చేయడం అసోసియేషన్ కు గర్వకారణం గా ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాందాస్ తండ పాఠశాల హెచ్ఎం ప్రసాద్ , సంఘ సభ్యులు శివరామకృష్ణ , పాండురంగారావు రామానుజ స్వామి,మైనేని నాగేశ్వరరావు, బోయపాటి నాగేశ్వరరావు, మోహన్ లాల్, అబ్దుల్ రషీద్, అక్కినేని మురళీకృష్ణ,ప్రవీణ్ కుమార్, జనార్ధన్ రావు, గురుమూర్తి, సత్యానందం, సూర్య నారాయణ, మల్లేశం , వెంకట్రావు, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల చేతిలో పాఠశాల పరిపాలన



జయశంకర్ భూపాలపల్లి జిల్లా,ప్రజా స్ఫూర్తి: బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్‌లో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత ప్రవర్తన, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఒక రోజు పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వివిధ విభాగాల బాధ్యతలను స్వీకరించి పాఠశాల పరిపాలనను నిర్వహించారు. తరగతులను నిర్వహించడం, విద్యార్థులకు పాఠాలు బోధించడం, క్రమశిక్షణను పర్యవేక్షించడం, పాఠశాల కార్యకలాపాలను సమన్వయం చేయడం వంటి బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించారు.అనంతరం బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్ర ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు ఆచరణాత్మక జ్ఞానం, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి అవసరమైన నైపుణ్యాలను అందించడమే ఇలాంటి కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ రజినీకాంత్, ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. స్వయం పరిపాలనా దినోత్సవం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు భవిష్యత్తులో సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించే నాయకులుగా తీర్చిదిద్దేందుకు దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నవాబుపేట్ గ్రామం ప్రాథమిక పాఠశాలలోఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



చిగురుమామిడి,ప్రజాస్ఫూర్తి :చిగురుమామిడి మండలం ప్రణిధి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈరోజు నవాబుపేట్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ గుళ్ళ రజిత రాజు, బోయిని పద్మ, అలాగే ప్రణిధి ఫౌండేషన్ చైర్మన్ బోయిని వంశీకృష్ణ (ఎం స్ డబ్ల్యూ ) పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.మన జీవితాలకు జ్ఞానాన్ని అందిస్తూ సరైన మార్గాన్ని చూపిస్తూ, విజయపథంలో నడిపించే ప్రతి గురువుకూఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు. "గురువే జ్ఞానానికి తొలి మెట్టు...గురువే విజయానికి బాట!" విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతూ, వారి జీవితాల్లో వెలుగులు నింపే ప్రతి ఉపాధ్యాయునికి ప్రణిధి ఫౌండేషన్ తరఫున శతకోటి వందనాలు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

*** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ ఆర్. సిరి సౌజన్య**



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: ఈ నెల 12 న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎఫ్ఎసి సెక్రెటరీ శ్రీమతి ఆర్. సిరి సౌజన్య తెలిపారు.శనివారం మెదక్ జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ న్యాయస్థానాల చుట్టూ ఏళ్ల తరబడి తిరుగుతూ సమయం, ధనం వృథా చేసుకునే కంటే.. పరస్పర అంగీకారంతో సమస్యలను ముగించుకునే రాజీ మార్గమే కక్షిదారులకు నిజమైన రాజమార్గం అన్నారు. ప్రజలకు త్వరితగతిన, అత్యంత సులభంగా, తక్కువ ఖర్చుతో చట్టబద్ధమైన న్యాయం అందించడమే లక్ష్యంగా ఈ నెల 12 న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను ప్రజలు, కక్షిదారులు సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ జాతీయ లోక్ అదాలత్లో పెండింగ్ లో ఉన్న సివిల్ కేసులు, భూసేకరణ కేసులు మున్సిపల్ ఇన్సూరెన్స్, బ్యాంకు కేసులను కూడా ఎటువంటి ఖర్చులు లేకుండా సత్వర న్యాయం పొందవచ్చని తెలిపారు.

# ఘనంగా మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




హత్నూర, ప్రజాస్ఫూర్తి : హత్నూర మండలం గుండ్ల మాచనూరు గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గురువుల ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులు ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలనే కాకుండా మంచి విలువలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగేలా మార్గనిర్దేశం చేయడం ఉపాధ్యాయుల బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఆనందోత్సాహాలతో నిర్వహించారు.

# 100 రోజుల్లో కాదు, 1000 రోజులు దాటినా హామీలు అమలు కాలేదు

**: ఎమ్మెల్యే పల్లా**



జనగామ,ప్రజాస్ఫూర్తి : కాంగ్రెస్ ప్రభు త్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి,1000 రోజులు దాటినా ఒక్క హా మీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి విమర్శించారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ చౌరస్తా వద్ద ఆయన ఆధ్వర్యం లో నిర్వహించిన నిరసన కార్యక్రమం లో మాట్లాడారు. "100 రోజుల్లో 420 హామీలు, ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు 1000 రోజులు దాటినా ఏమి చేసింది?" అని ప్రశ్నించారు.రైతుబంధు రూ.15 వేలు, కౌలు రైతులకు సాయం, రూ.2 లక్షల రుణమాఫీ,రైతు కూలీలకు రూ.12 వేలు, వరికి రూ.500 బోనస్, ఆడబిడ్డలకు నెలకు రూ.2,500,తులం బంగారం, రూ.4 వేల పెన్షన్ వంటి హా మీల పరిస్థితి ఏమిటని నిలదీశారు. ఎ న్నికల ముందు వంద రోజుల్లో స్వర్గం చూపిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం,వెయ్యి రోజులు దాటినా హామీలను అమలు చేయ కుండా ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పర్వతాలు, సు రేష్‌రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్లు ప్రేమలతరెడ్డి, జమున, బీఆర్ఎస్ కౌన్సి లర్లు,సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణు లు పాల్గొన్నారు.

# రామప్ప ఆలయంలో చారిత్రక ఘట్టం

## 300 ఏళ్ల తర్వాత రుద్రేశ్వరుడికి పూర్తిస్థాయి జలాభిషేకం

వరంగల్ : ములుగు జిల్లాలోని యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన ప్రఖ్యాత రామప్ప దేవాలయంలో ఒక చారిత్రక ఘట్టం చోటుచేసుకుంది. సుమారు 300 సంవత్సరాలుగా నిలిచిపోయిన పూర్తిస్థాయి నిత్య జలాభిషేకం శనివారం నుంచి మళ్లీ ప్రారంభమైంది. ఆలయంలోని గర్భగుడిలో కొలువుదీరిన రుద్రేశ్వర స్వామికి సంపూర్ణ అభిషేకాలు చేసేందుకు మార్గం సుగమమైంది. 17వ శతాబ్దంలో సంభవించిన భూకంపం కారణంగా గర్భగుడి నుంచి అభిషేక జలాలు బయటకు వెళ్లే సంప్రదాయ మార్గం 'సోమసూత్రం' మూసుకుపోయింది. దీంతో ఇన్ని శతాబ్దాలుగా స్వామివారికి పరిపూర్ణ అభిషేకాలు నిర్వహించడం సాధ్యపడలేదు. ఈ నేపథ్యంలో పురావస్తు శాఖ (ఏఎస్ఐ) హైదరాబాద్ సర్కిల్ బృందం, దేవాదాయ శాఖ అధికారులు కలిసి శాస్త్రీయ పద్ధతిలో పునరుద్ధరణ పనులు చేపట్టారు. ఆలయ నిర్మాణానికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా 3డీ మ్యాపింగ్, ఎండోస్కోపిక్ కెమెరాల సహాయంతో అడ్డంకులను గుర్తించారు. అనంతరం 'సాఫ్ట్ డ్రిల్లింగ్' అనే ఆధునిక విధానాన్ని ఉపయోగించి పొరలుపొరలుగా అడ్డంకులను జాగ్రత్తగా తొలగించారు. దీంతో మూడు శతాబ్దాల తర్వాత సోమసూత్రం తిరిగి వినియోగంలోకి వచ్చింది.

# టెక్సాస్ లో తెలుగు ప్రజల స్థితిగతులు, H-1B, గ్రీన్ కార్డు సమస్యలపై చర్చ

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: తెలంగాణ శాసనమండలి సభ్యులు తక్కెళ్లపల్లి రవీందర్ రావు తన అమెరికా పర్యటనలో భాగంగా టెక్సాస్ రాష్ట్రంలోని ఫ్రిస్కో నగరంలో పర్యటించారు.ఈ సందర్భంగా అక్కడ ప్రముఖ భారత సంతతి రాజకీయ నాయకుడు,ఫ్రిస్కో సిటీ నాయకులు బర్ట్ ఠాకూర్ తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈ భేటీలో ప్రధానంగా అమెరికాలో,ముఖ్యంగా డల్లాస్ ఫ్రిస్కో ప్రాంతంలో స్థిరపడిన భారతీయులు, తెలుగు ప్రజల జీవన విధానం,వారు ఎదుర్కొంటున్న సవాళ్లు,ఉపాధి అవకాశాలపై



ఇరువురు విస్తృతంగా చర్చించారు.టెక్సాస్ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయపు పన్ను లేకపోవడం వల్ల ఇక్కడ స్థిరపడిన భారతీయ ఉద్యోగులు,వ్యాపారులకు కలుగుతున్న ఆర్థిక ప్రయోజనాల గురించి బర్ట్ ఠాకూర్ ఎమ్మెల్సీకి వివరించారు.అదేవిధంగా అక్కడి ప్రాపర్టీ ట్యాక్స్ విధానం,జీవన వ్యయం గురించి ఆరా తీశారు.ఐటీ, హెల్త్ కేర్,స్టార్టప్ రంగాల్లో తెలుగు యువతకు లభిస్తున్న అవకాశాలు, H1B వీసాలు, గ్రీన్ కార్డుల జాప్యం కారణంగా ఉద్యోగులు,వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను బర్ట్ ఠాకూర్ ఎమ్మెల్సీ దృష్టికి తీసుకొచ్చారు. ప్రవాస భారతీయుల పిల్లల విద్య, భద్రతా అంశాలపై స్థానిక యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను కూడా వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ, "కష్టపడే తత్వంతో,తెలివితేటలతో అమెరికాలో ఉన్నత స్థానాల్లో రాణిస్తూ దేశానికి, తెలుగు జాతికి గర్వకారణంగా నిలుస్తున్న ప్రవాస భారతీయులకు స్థానిక పాలనా వ్యవస్థలో మరింత ప్రాతినిధ్యం, అండదండలు లభించాలి. ఆ దిశగా బర్ట్ ఠాకూర్ లాంటి నాయకులు మరింత చొరవ చూపాలి"అని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో స్థానిక తెలుగు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# చటాన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులపై ఎమ్మెల్యే సమీక్ష

ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : చటాన్‌పల్లి వద్ద నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులపై షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ శనివారం సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. షాద్‌నగర్‌లోని స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన ప్రస్తుత పరిస్థితులు, పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలు తదితర అంశాలపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారులతో వివరంగా చర్చించారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే చటాన్‌పల్లి పరిసర ప్రాంత ప్రజలకు, వాహనదారులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు ప్రజల రాకపోకలకు మరింత సౌకర్యవంతమైన మార్గం ఏర్పడుతుందని తెలిపారు. అందువల్ల నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని



సూచించారు. సమీక్ష సందర్భంగా వివిధ శాఖల పరిధిలో చేపట్టాల్సిన పనులు, అవసరమైన అనుమతులు, రహదారి సంబంధిత అంశాలు, విద్యుత్ లైన్ల మార్పిడి, మిషన్ భగీరథ పైపులైన్లకు సంబంధించిన సమస్యలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని, నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి వివిధ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పనులను వేగవంతం చేసి నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్.ఆర్. సరిత, రహదారులు మరియు భవనాల శాఖ ఉప కార్యనిర్వహణ ఇంజినీర్, స్థానిక మున్సిపల్ కమిషనర్ సునీత, స్థానిక తహసీల్దార్ నాగయ్య, పోలీసు శాఖ తరఫున ట్రాఫిక్ సీఐ శంకరయ్య, మిషన్ భగీరథ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులు ఈ సందర్భంగా నిర్ణయించారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బెస్ట్ టీచర్స్ అవార్డుల ప్రదానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.రోటరీ క్లబ్ జిల్లా అధ్యక్షులు దూదుకుట్ల సత్యం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విశేష కృషి చేస్తున్న ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు "బెస్ట్ టీచర్స్ అవార్డ్స్" అందజేసి ఘనంగా సత్కరించారు.సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి ఉపాధ్యాయుడి సేవ అభినందనీయమని ఈ సందర్భంగా అధ్యక్షులు సత్యం కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ శాంతన్ రామరాజు, కోశాధికారి ముల్లంగి మోహన్ రెడ్డి, నాయకులు ఒద్దుల సురేందర్ రెడ్డి, బిక్కీ వెంకటేశ్వర్లు, తోరణాల నాగేష్, బోయినపల్లి సతీష్, అచ్చ శ్రీనివాస్, గిరిధర్ గుప్తా, గూడూరు నాగేశ్వరరావు,కట్ల వెంకన్న, మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 97ను రద్దు చేయాలి : ఎమ్మెల్యే కూనంనేని

ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం: పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే జీవో నెంబర్ 97ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. కొత్తగూడెం పట్టణ పరిధిలోని రుద్రంపూర్ పాలిటెక్నిక్ కళాశాలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో అనుసంధానం చేయాలనే నిర్ణయాన్ని నిరసిస్తూ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాంకేతిక విద్యను అభ్యసిస్తున్న పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సాంకేతిక విద్యా రంగాన్ని బలోపేతం చేయాల్సింది పోయి, వ్యవస్థను బలహీనపరిచేలా నిర్ణయాలు తీసుకోవడం తగదన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసే ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు శాపంగా మారే శక్తి పాలసీని రద్దు చేసి, సాంకేతిక రంగంలో మెరుగైన అవకాశాలు కల్పించాలని కోరారు. విద్యార్థుల న్యాయమైన సమస్యలపై అసెంబ్లీలోనూ గళమెత్తుతామని, జీవో ఉపసంహరణ వరకు పోరాటాలకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సలిగంటి శ్రీనివాస్, ఎస్ కే ఫహీమ్ దాదా, వర్క అజిత్, తోట రాజు, ఖయ్యూమ్, తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి పాఠశాలలో ఘనంగా టీచర్స్ డే వేడుకలు



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : లక్ష్మీదేవి పల్లి లో గల త్రివేణి పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా భారత మాజీ రాష్ట్రపతి, గొప్ప తత్వవేత్త , ఆదర్శ ఉపాధ్యాయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ జి. జగదీష్‌పూలమాల వేసి ఘన నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని, ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా విద్యార్థుల్లో మంచి విలువలు, క్రమశిక్షణ, బాధ్యత, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించాలని , విద్యార్థులు తమ ఉపాధ్యాయులను గౌరవిస్తూ వారి మార్గదర్శకత్వంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన అన్నారు.అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారి సేవలను అభినందించడంతోపాటు వారికి ప్రత్యేకం గా క్రీడా పోటీలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో సి.ఆర్.ఓ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్, సూర్యనారాయణ మూర్తి, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్యతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డులు పంచి కాంగ్రెస్ మోసాలను ప్రజలకు తెలియజేయాలి

*** మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్**

గరిడేపల్లి ప్రజాస్ఫూర్తి : గరిడేపల్లి మండలం లో ఉన్న ప్రతి గ్రామపంచాయతీలో గ్రామంలో ప్రతిఇంటింటికి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను పంచి కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ప్రజలకు వివరించాలని గరిడేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్ మరియు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి అన్నారు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ బాకీ కార్డుల కరపత్రాలను ఆవిష్కరణ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి వంద రోజులు అయిన తర్వాత అన్ని హామీలు



పూర్తి చేస్తామని చెప్పి కనీసం 1000.ఈ రోజులు అవుతున్నా కూడా ఏ ఒక్క హామీ కూడా అమలు చేయడంలో విఫలమైందని వారు అన్నారు ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు తులం బంగారం హామీ తుంగలో తొక్కారని 6000 పింఛను అడుగంటు పోయిందని మహిళలకు 2500 నోటి మాటలకే పరిమితమైందని వికలాంగులకు 6000 వింతగా మారిందని అనేక రకాలైన హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని వారు అన్నారు గ్రామాలలో ఉన్న ప్రజలకుబి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటింటికి వెళ్లి వారి మోసాలను వివరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సింగిల్ విండో మాజీచైర్మన్ వీరం రెడ్డి శంబి రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి కల్మలచెరువు సర్పంచ్ బచ్చలకూరి శీను కొత్తగూడెం సర్పంచ్ సుధా నాగరాజు అధికార ప్రతినిధి రామ్ సైదులు మలిదశ ఉద్యమకారులు పెండెం ధనయ్య లల్లి రాజమల్లు సతీష్ వెంకటేష్ వార్డు మెంబర్ నాగయ్య నరేందర్ వేణు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఫలాలన్నీ అర్హులకు పక్కాగా అందాలి

*** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

ప్రజాస్ఫూర్తి: భైంసా: ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు అన్ని క్షేత్రస్థాయిలో ప్రజలందరికీ అందాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లాలో అమలు అవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరుస్తున్న ప్రతి ఒక్క పథకం అర్హులైన ప్రతి వ్యక్తికి చేరే విధంగా అధికారులు చొరవ చూపాలన్నారు. ఆయా శాఖల




ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలు, ప్రజలకు చేకూరిన లబ్ధి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. పథకాల అమలులో ఏవైనా ఇబ్బందులు కలిగితే వెంటనే స్పందించి పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, మైనార్టీ సంక్షేమ అధికారి దయానంద్, సిపిఓ గంగారెడ్డి, డిఎంహెచ్ఓ రాజేందర్, వ్యవసాయ అధికారి సుజాత, హార్టికల్చర్ అధికారి రమణ, హౌసింగ్ పిడి శ్రీనివాస్ రెడ్డి, సంక్షేమ అధికారి వినూత్న, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే సమసమాజ నిర్మాతలు

*** విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తూ.. సన్మార్గంలో నడిపించాలి**

*** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

ప్రజాస్ఫూర్తి, భైంసా : విద్యార్థులకు జ్ఞానం, నైపుణ్యంతో పాటు జీవితాన్ని ఎదుర్కొనే శక్తిని అందించి, వారి భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసేది ఉపాధ్యాయులేనని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. ఉపాధ్యాయులే సమసమాజ నిర్మాతలని పేర్కొన్నారు. విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తూ, మంచి మార్గంలో పయనించేలా ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేయాలని సూచించారు.జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని



పురస్కరించుకుని శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన వేడుకలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వందేమాతరం, తెలంగాణ రాష్ట్ర గీతాలను ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రస్తుత కృత్రిమ మేధస్సు (ఏఐ) యుగంలో జ్ఞానంతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ అత్యంత కీలకమని అన్నారు.. విద్య ద్వారా సమాజంలోని చీకట్లను తొలగించి, జ్ఞానదీపాన్ని వెలిగించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. అనంతరం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. వారికి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిల్లోనూ మరింత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి భోజన్న, డీఆర్వో రమేష్ రాథోడ్, ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి పరశురామ్, బీసీ, ఎస్సీ సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, దయానంద్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వేరొకరి ఇయర్ బడ్స్ వాడుతున్నారా..?

**ఇది తెలిస్తే ఇంకోసారి ఆ జోలికి వెళ్లరు..**

నేటి డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్ వాడే ప్రతి ఒక్కరి వద్ద బ్లూటూత్ ఇయర్‌ఫోన్స్ లేదా ఇయర్ బడ్స్ కచ్చితంగా ఉంటున్నాయి. ప్రయాణాల్లో ఉన్నప్పుడైనా, ఆఫీసుల్లో పనిచేస్తున్నప్పుడైనా పాటలు వినడానికి లేదా ఫోన్ మాట్లాడటానికి ఇవి ఎంతో సౌకర్యవంతంగా ఉపయోగపడతాయి. అయితే, చాలామంది తమ ఇయర్ బడ్స్ అందుబాటులో లేనప్పుడు లేదా స్నేహితులు పంపిన ఏదైనా ఆడియో వినడానికి వారి ఇయర్ బడ్స్‌ను మార్చుకుని వాడుతుంటారు. ఇలా ఇతరుల బ్లూటూత్ ఇయర్‌ఫోన్స్ లేదా ఇయర్ బడ్స్ వాడటం అనేది అత్యంత ప్రమాదకరమని, ఇది నేరుగా చెవి ఇన్ఫెక్షన్లను కొనితెచ్చుకోవడమేనని వైద్యులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.

వైద్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఒకరి ఇయర్ బడ్స్‌ను మరొకరు పంచుకోవడం అనేది తీవ్రమైన అపరిశుభ్రమైన అలవాటు. ఇది ఎంత అసహ్యకరమైన అలవాటంటే, వేరొకరు వేసుకుని చెమట పట్టిన సాక్సులను మనం వేసుకోవడం కంటే కూడా ఘోరమైనదని వైద్యులు పోల్చి చెబుతున్నారు. సాధారణంగా ప్రతి ఒక్కరి చెవి లోపలి భాగంలో కొంత శాతం సహజమైన బ్యాక్టీరియా, వ్యాక్స్, ఫంగస్ ఉంటాయి. ఇవి ఆయా వ్యక్తుల శరీర తత్వానికి అనుగుణంగా ఉంటాయి. అయితే, మనం ఇతరుల ఇయర్ బడ్స్‌ను మన చెవిలో పెట్టుకున్నప్పుడు, వారి చెవిలో ఉండే ఆ ప్రమాదకరమైన బ్యాక్టీరియా, ఫంగస్ కణాలు ఆ ఇయర్ బడ్స్ ద్వారా నేరుగా మన చెవిలోకి ప్రవేశిస్తాయి.

ఇలా ఇతరుల బ్యాక్టీరియా మన చెవిలో చేరడం వల్ల చెవి లోపలి భాగంలో తీవ్రమైన అలర్జీలు, ఇన్ఫెక్షన్లు దారితీస్తాయి. దీనివల్ల చెవిలో భరించలేనంత తీవ్రమైన దురద, విపరీతమైన నొప్పి, చెవిలో నుంచి పసుపు రంగు ద్రవాలు కారడం లాంటి సమస్యలు తలెత్తుతాయి. సమస్య మరింత తీవ్రమైతే అది వినికిడి లోపానికి కూడా దారితీసే ప్రమాదం ఉందని వైద్యులు అప్రమత్తం చేస్తున్నారు. అందుకే పర్సనల్ హైజీన్లో భాగంగా ఇయర్ బడ్స్ అనేవి కేవలం మీ వ్యక్తిగత అవసరాలకు మాత్రమే పరిమితం కావాలి. 'మీ ఇయర్ బడ్స్‌ను ఎవరికీ ఇవ్వకండి, ఇతరులవి మీరు అస్సలు వాడకండి' అని నిపుణులు సూచిస్తున్నారు. ఒకవేళ తప్పనిసరి పరిస్థితుల్లో వేరొకరిది వాడాల్సి వచ్చినా లేదా మీ ఇయర్ బడ్స్‌ని ఇతరులు వాడినా.. వాటిని తిరిగి ఉపయోగించే ముందు శానిటైజర్ లిక్విడ్ లేదా ఆల్కహాల్ వైప్స్‌తో పూర్తిగా క్లీన్ చేసిన తర్వాతే వాడటం సురక్షితం.



# నిద్రలేచిన తర్వాత ఎలా గడపాలో తెలుసా?

**హైదరాబాద్‌లోని అపోలో హాస్పిటల్స్‌కు చెందిన న్యూరాలజిస్ట్ డాక్టర్ సుధీర్ కుమార్ ఏం చెబుతున్నారంటే.. ఉదయం వేళల్లో కొన్ని ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించడం ద్వారా శరీరంలోని సిర్కాడియన్ రిథమ్‌ను సమతుల్యం చేసుకోవచ్చు. దీంతో శరీరం సహజమైన శక్తిని పొందడమే కాకుండా, మెరుగైన నిద్ర కూడా లభిస్తుంది.**

ఉదయాన్నే సూర్యరశ్మిని ఆస్వాదించండి

నిద్రలేచిన 30 నుంచి 60 నిమిషాలలోపు కనీసం 10 నుంచి 20 నిమిషాల పాటు సహజ సూర్య కాంతిలో గడపాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇది శరీరంలో కార్టిసాల్ హార్మోన్ సమతుల్యంగా విడుదల కావడానికి సహాయపడుతుంది. ఫలితంగా రోజంతా ఉత్సాహంగా, చురుకుగా ఉండగలుగుతారు.

**నిద్రలేవగానే కాఫీకి దూరంగా ఉండండి**

చాలామంది నిద్రలేవగానే టీ లేదా కాఫీ తాగే అలవాటు కలిగి ఉంటారు. అయితే శరీరం సహజంగా మేల్కొనే ప్రక్రియకు సమయం ఇవ్వడం అవసరం. అందుకే కనీసం 60 నుంచి 90 నిమిషాల తర్వాత కాఫీ లేదా టీ తీసుకోవడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

**ముందుగా నీళ్లు తాగండి**

రాత్రంతా నిద్రపోవడం వల్ల శరీరంలో కొంత మేర నీటి లోపం ఏర్పడుతుంది. అందువల్ల ఉదయం లేవగానే సుమారు 500 మిల్లీలీటర్ల నీరు తాగడం ద్వారా శరీరానికి తేమను అందించవచ్చు. ఇది జీవక్రియలను చురుకుగా చేయడంలో కూడా సహాయపడుతుంది.

**తేలికపాటి వ్యాయామం చేయండి**

ఉదయం కొద్దిసేపు నడవడం, ఒళ్ళు విరుచుకోవడం లేదా తేలికపాటి స్ట్రెచింగ్ చేయడం ద్వారా శరీరం చురుకుదనాన్ని పొందుతుంది. ఇది మెదడుకు రోజు ప్రారంభమైందనే సంకేతాన్ని పంపి ఏకాగ్రత, శక్తిని పెంచుతుంది. నిద్రలేవగానే సోషల్ మీడియా, మెసేజ్‌లు లేదా ఈమెయిల్స్ చూడడం వల్ల ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. అందువల్ల ఉదయం మొదటి గంటలో మొబైల్ వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించడం మంచిది.

**స్నూజ్ బటన్ నొక్కకండి**

అలారం మోగిన ప్రతిసారి స్నూజ్ బటన్ నొక్కడం వల్ల మెదడు మళ్లీ నిద్రలోకి వెళ్లే ప్రయత్నం చేస్తుంది. దీంతో అలసట, నీరసం పెరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి అలారం మోగగానే లేవడం ఉత్తమం.

**పోషకాలు ఉన్న అల్పాహారం తీసుకోండి**

ఉదయం అల్పాహారం రోజంతా శక్తిని అందించే ముఖ్యమైన భోజనం. అధిక చక్కెర కలిగిన ఆహారాలకు బదులుగా ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన శక్తి అందుతుంది.

**ఆరోగ్యకరమైన ఉదయమే ఆరోగ్యకరమైన రోజుకు పునాది**

ఉదయం వేళల్లో ఈ సాధారణ అలవాట్లను పాటించడం ద్వారా శరీర ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, మంచి నిద్ర కూడా పొందవచ్చు. చిన్న మార్పులతో పెద్ద ఆరోగ్య ప్రయోజనాలు పొందాలంటే ప్రతి రోజును ఆరోగ్యకరమైన ఉదయంతో ప్రారంభించడం అవసరం.



# ఫుల్ ప్రొటీన్ తో అందరికి నచ్చే ఎనర్జీ డ్రింక్..

**రోజూ ఉదయాన్నే తీసుకున్నారంటే తిరుగులేని ఆరోగ్యం మీ సొంతం!**

ఇటీవలి కాలంలో మఖానా ఒక సూపర్ ఫుడ్‌గా ప్రాచుర్యం పొందింది. వీటిని కేవలం విడిగా వేయించుకుని తినడమే కాకుండా, పాలల్లో నానబెట్టి తీసుకోవడం వల్ల శరీరానికి రెట్టింపు పోషకాలు అందుతాయని ఆరోగ్య నిపుణులు చెప్తున్నారు. పాలల్లో నానబెట్టిన మఖానా తినడం వల్ల కలిగే ప్రధాన ఆరోగ్య ప్రయోజనాలు, వాటిని ఎలా తీసుకోవాలో ఇప్పుడు తప్పక తెలుసుకోవాలి.

నేటి కాలంలో ప్రజలు ఆరోగ్యంగా ఉండటానికి రకరకాల ఆహారాలు తింటారు. కొందరు తమ ఆహారంలో మఖానాను కూడా చేర్చుకుంటారు. ఇటీవలి కాలంలో మఖానా..తామర గింజలు లేదా ఫాక్స్ నట్స్ అనేది ఒక సూపర్ ఫుడ్‌గా ప్రాచుర్యం పొందింది. ఆరోగ్యానికి పోషకమైన మఖానా, సహజంగా శరీరాన్ని ఆరోగ్యంగా, బలంగా ఉంచడానికి సహాయపడుతుంది. అందుకే మఖానాను పోషకాల గనిగా పరిగణిస్తారు. మఖానా తినడం వల్ల బలహీనమైన ఎముకలకు శక్తి లభిస్తుంది. వీటిని కేవలం విడిగా వేయించుకుని తినడమే కాకుండా, పాలల్లో నానబెట్టి తీసుకోవడం వల్ల శరీరానికి రెట్టింపు పోషకాలు అందుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పాలల్లో నానబెట్టిన మఖానా తినడం వల్ల కలిగే ప్రధాన ఆరోగ్య ప్రయోజనాలు ఇవే..

**ఎముకలు, కండరాల బలం:**

మఖానా, పాలు రెండింటిలోనూ కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకలను, పళ్ళను దృఢంగా ఉంచడమే కాకుండా ఆస్టియోపోరోసిస్ (ఎముకల బలహీనత) ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అలాగే, ఇందులోని హైప్రోటీన్ కండరాల పెరుగుదలకు, కణజాలాల మరమ్మత్తుకు ఎంతగానో తోడ్పడుతుంది.

**రోగనిరోధక శక్తి పెరుగుతుంది:**

మఖానాలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి పాలలోని అవసరమైన విటమిన్లు, ఖనిజాలతో కలిసి శరీర రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. దీనివల్ల సీజనల్ వ్యాధులు, ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా శరీరం సురక్షితంగా ఉంటుంది.

**గుండె ఆరోగ్యానికి మేలు:**

మఖానాలో కొలెస్ట్రాల్, సోడియం శాతాలు చాలా తక్కువగా ఉంటాయి. ఇది రక్తపోటును (బిపి) అదుపులో ఉంచడానికి సహాయపడుతుంది. పాలతో కలిసి ఇది గుండె పనితీరును మెరుగుపరిచి, గుండె జబ్బుల ముప్పును తగ్గిస్తుంది.

**జీర్ణక్రియ మెరుగుపడుతుంది:**

మఖానాలో ఉండే పీచు పదార్థం (ఫైబర్) మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. పాలు జీర్ణవ్యవస్థను ప్రశాంతంగా ఉంచి, ప్రేగుల కదలికలను క్రమబద్ధీకరిస్తాయి. ఇది శరీర మెటబాలిజంను కూడా పెంచుతుంది.

**బరువు తగ్గడానికి, చర్మ సౌందర్యానికి:**

ఈ ఆహారం తిన్న తర్వాత ఎక్కువ సమయం ఆకలి వేయకుండా కడుపు నిండుగా ఉన్న అనుభూతి కలుగుతుంది. దీనివల్ల అనవసరమైన క్రేవింగ్స్ తగ్గి, బరువు సులభంగా అదుపులోకి వస్తుంది. అలాగే, మఖానాలోని యాంటీ ఏజింగ్ గుణాలు, పాలలోని హైడ్రేటింగ్ గుణాలు కలిసి ముడతలను తగ్గించి, చర్మాన్ని ప్రకాశవంతంగా, యవ్వనంగా ఉంచుతాయి.

**కిడ్నీల ఆరోగ్యానికి రక్షణ:**

మఖానా సహజ డిటాక్సిఫైయర్‌గా పనిచేసి శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపుతుంది. పాలు శరీరంలో ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుతూ, మూత్రపిండాలు (కిడ్నీలు) ఆరోగ్యంగా పనిచేసేలా చేస్తాయి. పోషకాల గని అయిన ఈ నానబెట్టిన మఖానాను మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా పూర్తి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు.



# గూగుల్‌నడిగితే నా సక్సెస్ తెలుస్తది

కెరీర్ ఆరంభంలో తాను ఎదుర్కొన్న కష్టాలను గుర్తుచేసుకొని హీరోయిన్ వైష్ణవి చైతన్య ఎమోషనల్ అయ్యింది. తాజాగా హైదరాబాద్‌లో నిర్వహించిన ఎపిక్ మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఆసక్తికర విషయాలు వెల్లడించింది. "నిన్ను ఎవరైనా గుర్తుపడతారా, నువ్వు ఎవరికైనా తెలుసా అని అడిగే వారు. ఇంటర్‌నెట్‌లో నీ పేరు టైప్ చేస్తే ఏమైనా ఇన్ఫర్మేషన్ వస్తుందా అని చులకనగా మాట్లాడేవారు. అసలు నీ పేరే ఎవరికి తెలియదని ఛాన్స్‌లను రిజెక్ట్ చేసేవారు. ఇలాంటివి ఎన్నో ఎదుర్కొన్నా. ఆ మాటలు చాలా బాధపెట్టేవి. ఇప్పుడు గూగుల్‌లో సర్చ్ చేస్తే నా జర్నీ, సినిమాల సమాచారం బోలెడు కనిపిస్తుంది. ఇదే నేను సాధించిన సక్సెస్‌గా భావిస్తున్నా" అంటూ ఎమోషనల్ అయ్యింది. దీంతో ఆమె కామెంట్లు వైరల్ అవుతోన్నాయి. ఆమె కథానాయికగా నటించిన ఎపిక్ మూవీ సెప్టెంబర్ 11న థియేటర్లలోకి రాబోతుంది. ఆనంద్ దేవరకొండ హీరోగా నటిస్తున్న ఈ మూవీకి ఆదిత్య హసన్ దర్శకత్వం వహించారు.



# ట్రైలర్‌కు వస్తానన్నా.. ఒచ్చేసినా

తన మరిది ఆనంద్ దేవరకొండ నటించిన ఎపిక్ మూవీపై రష్మిక మందన్న ప్రశంసలు కురిపించింది. హైదరాబాద్‌లో తాజాగా నిర్వహించిన ట్రైలర్ లాంచ్ వేడుకలో ఆమె తెలంగాణ యాసలో మాట్లాడుతూ ఆకట్టుకున్నారు. ''ఎపిక్' ట్రైలర్ నాకు నచ్చింది. కొరియన్ డ్రామాల్లో ఉండే వైబ్ కనిపించింది. ఆనంద్, వైష్ణవి ఈ సినిమా కోసం మస్తు కష్టపడ్డరు. ఈ ఈవెంట్‌కు రావాలని ఆనంద్ అడిగిండు. పక్కా వస్తానని మాటిచ్చా.. ఒచ్చేసినా. ఆనంద్ సిన్మాల కోసం చాలా కష్టపడుతుంటడు. వైష్ణవి చేసిన కడలి పాత్ర గొప్పగా ఉంటుందని నమ్ముతున్నా. అని మాట్లాడుకొచ్చింది రశ్మిక. దీంతో ఆమె స్పీచ్ వైరల్ అవుతోంది.

# మోహన్‌లాల్ మూవీలో లక్కీ ఛాన్స్

లెనిన్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే లక్కీ ఛాన్స్ కొట్టేసింది. మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్‌తో కలిసి ఓ సినిమా చేయబోతుంది. వార్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతోన్న ఈ సినిమాతోనే మాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తోంది. మోహన్‌లాల్ హీరోగా సర్వైవల్ థ్రిల్లర్ మూవీని శనివారం అనౌన్స్ చేశారు. రష్యా – ఉక్రెయిన్ వార్ నేపథ్యంలో రూపొందుతోన్న ఈ మూవీలో భాగ్యశ్రీ హీరోయిన్‌గా నటించబోతున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ట్విస్ట్‌లు, టర్న్‌లతో సర్‌ప్రైజింగ్‌గా ఆమె పాత్ర సాగుతుందని సమాచారం. గత సినిమాలకు పూర్తి భిన్నంగా భాగ్యశ్రీ లుక్ ఉంటుందని అంటున్నారు. ఆపరేషన్ గంగా పేరుతో తెరకెక్కుతోన్న ఈ సినిమాకు జాతీయ అవార్డు గ్రహీత విష్ణు మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. కాగా ప్రస్తుతం తమిళంలో శివకార్తికేయన్‌తో సియోన్ సినిమా చేస్తోంది ఈ అందగత్తె.



# నిజమైన ప్రేమలో ఆప్షన్లుండవ్

బ్రేకప్‌పై మరోసారి అనుపమ పరమేశ్వరన్ రియాక్ట్ అయ్యింది. తాజాగా మరోమారు ఇన్‌డైరెక్ట్‌గా ధృవ్‌పై సెటైర్స్ వేసింది. శనివారం ఇన్‌స్టాలో అభిమానులతో ముచ్చటించింది. కెరీర్, లవ్.. ఈ రెండింటిలో ఏదో ఒకదాన్ని ఎంచుకోవాల్సివస్తే అమ్మాయిలకు మీరిచ్చే సలహా ఏంటని ఓ నెటిజన్ అనుపమను ప్రశ్న అడిగింది. నిజమైన ప్రేమలో ఆప్షన్లు ఉండవు. ఏదో ఒకదాన్ని ఎంచుకోవాల్సిన అవసరం ఎప్పటికీ రాదు అంటూ రిప్లై ఇచ్చింది. ధృవ్‌ను ఉద్దేశించే ఈ కామెంట్లు చేసిందని నెటిజన్లు పేర్కొంటున్నారు.



# ఆ నలుగురు డైరెక్టర్ కొత్త ప్రయోగం




ఎనిమిదేళ్ల పాటు సినిమాలకు దూరమైన ఆ నలుగురు దర్శకుడు చంద్రసిద్ధార్థ్ మళ్లీ డైరెక్టర్‌గా రీఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ఓ లెంగ్త్ టైటిల్‌తో సినిమా చేస్తున్నాడు. ఈ పాట కోరినవారు నెమలిపాలెం నుండి రమ, జ్యోత్స్న, నందు, మురళి, కబీర్, ఢోల్ రవి మొదలగువారు అనే పేరుతో తెరకెక్కుతోన్న ఈ మూవీ ఈనెల 18న థియేటర్లలోకి రాబోతుంది. సౌండ్ థెరపీ, బ్రెయిన్ మ్యాపింగ్, జ్ఞాపకాలు, పశ్చాత్తాపం వంటి అంశాల చుట్టూ ఈ కథ సాగనుంది. దర్శకత్వం వహిస్తూనే స్వయంగా చంద్ర సిద్ధార్థ్ ఈ మూవీని నిర్మించారు. హర్ష హీరోగా నటిస్తున్నాడు. జే రెక్స్ సంగీతాన్ని సమకూర్చగా నాలుగు పాటలను చంద్రసిద్ధార్థ్ రాయడం గమనార్హం. కాగా భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత పొడవైన టైటిల్ ఇదే కావడం విశేషం.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.